# తిరుమల పాపవినాశనం అడవిలో కార్చిచ్చు



తిరుమల,మే 1 ప్రభాతవార్తప్రతినిధి:
శేషాచలం అడవులు విస్తరించిన తిరుమలలోని పాపవినాశనం ప్రాంతంలో గురువారం రాత్రి మంటలు వ్యాపించాయి. రాత్రి 9గంటల ప్రాంతంలో మంటలు వ్యాపించగా డ్యామ్‌వైనుండి అగ్నికీలలు అడవిని దహిస్తున్నాయి. సమాచారం అందుకున్న టిటిడి అటవీశాఖ, విజిలెన్స్, అగ్నిమాపక సిబ్బంది భారీసంఖ్యలో అక్కడకు చేరుకుని మంటలు అదుపుచేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. చీకటికావడం, దట్టమైన అడవికావడంతో వేసవిలో ఎండిన చెట్లు, ఆకులు మంటలు వేగంగా వ్యాపిస్తున్నాయి. ఈ మంటలను అదుపుచేయడానికి ప్రయత్నాలు చేస్తున్నా కుమారధార,పసుపుధారతీర్థాల వైపు మంటలు వ్యాపిస్తున్నాయని అటవీసిబ్బంది సమాచారం. విషయం తెలుసుకున్న టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి సంఘటనాస్థలికి చేరుకున్నారు. తిరుపతి నుండి అగ్నిమాపక వాహనాలు తెప్పించేందుకు చూస్తున్నారు.

# తిరుపతి - చిత్తూరు




### కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న

# ప్రభుత్వాలపై పోరాటం

### - కార్మిక దినోత్సవంలో జిల్లా సిపిఐ కార్యదర్శి నాగరాజు




చిత్తూరులో మేడే పురస్కరించుకుని కార్మికుల ర్యాలీ

చిత్తూరు రూరల్, మే 1 ప్రభాతవార్త:
కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలు చేసి హక్కు లు సాధించుకోవాలని జిల్లా సిపిఐ కార్యదర్శి నాగరాజు పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మికుల దినోత్స వం మేడే పురస్కరించుకుని గురువారం చిత్తూరు నగర పరిధిలో వివిధ ప్రాంతాల్లో 15 చోట్ల ఎర్రజెం డాలతో పాటు వివిధ సంఘాల జెడాలను సిపిఐ, ఎఐటియుసి, ఎన్ఎఫ్ఐడబ్ల్యు నాయకులు ఆవిష్క రించారు. జిల్లా సిపిఐ కార్యదర్శి నాగరాజు మాట్లా డుతూ కార్మికవర్గం 1886 నుండి సాధించుకున్న చట్టా లు, కార్మిక హక్కులను కాలరాయడానికి ప్రస్తుత ప్రభుత్వాలు కుట్రలు చేస్తున్నాయన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వా లపై కార్మిక వర్గం ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. మేడే పురస్కరించుకుని ప్రకాశం హైరోడ్డు సింధు టవ ర్స్ ఎదుట సిమెంట్, స్టీల్ హమాలీ కార్మికులు రోడ్లపై వేసిన చిత్రాలు అందరిని ఆకర్షించాయి. ఫీడ్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యం లో పలు ప్రాంతాల్లో మేడే పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టీయు అధ్యక్షులు మదన్‌మోహన్‌రెడ్డి, ఎపి మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.బాలరాజునాయుడు, నాయకులు దాసరి చంద్ర, గోపినాథ్, మణి, వెంకటేష్, జయ చంద్ర, రమాదేవి, మహిళా సమాఖ్య నాయ కులు విజయగౌరీ, జమీలాబి, కుమారి, కవిత, దేవయాని, ఆరుముగంరెడ్డి, సత్యమూర్తి, ఎం. విజయకుమార్, పి.రఘు, బాలాజీ,రావు, సుగుణ, చిరంజీవి, సుకన్య, సుబాషిణి, జయశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రుయా, స్విమ్‌లో ఘనంగా మేడే వేడుకలు



మేడే వేడుకల్లో పాల్గొన్న రుయా, స్విమ్స్,వామపక్ష నాయకులు, వివిధ కార్మిక సంఘాల నేతలు, కార్మికులు

తిరుపతి హెల్త్, మే 1 ప్రభాతవార్త ః
మేడే సందర్భాన్ని పురస్కరించుకుని స్థానిక స్విమ్స్, రుయా, ప్రసూతి ఆస్పత్రి,ఏఐటీయూసీ ఆధ్వ ర్యంలో ఘనంగా మేడే సంబరాలు జరిగాయి. ఆయా కార్యక్రమాలకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హరినాథరెడ్డి పలువురు హాజరై మేడే దినోత్సవాన్ని గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు, నేతలు చిన్నం పెంచలయ్య, విశ్వనాథ్, శివకుమార్, శ్రీనివాసులు, బాలాజీ, రవికుమార్, గోవింద్, మహేంద్ర, గిరినాయుడు,కె. రాధాకృష్ణ, హరిబాబు, నర సింహులు, రైల్వే బాల, ఎల్కే నాయుడు, సురేష్, అల్లాబక్షు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని మేడే గొప్పతనాన్ని గురించి వివరించారు. స్విమ్స్ నేతలు వీర కిరణ్, సుబ్రమణ్యం, మురళీ, మునిరత్నం, వర్మ, రాజ్యలక్ష్మి, శ్రీదేవి, ఈసాక్, ఆర్.బి షీలా, సుజాత, హేమలత, స్వర్ణ, విజయలక్ష్మి, సుమలత, మొహిద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్స్ మరమ్మతులు నాణ్యతతో సకాలంలో చేయాలి: కలెక్టర్

తిరుపతి కలెక్టరేట్, మే 1 ప్రభాతవార్త ః
జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో అవసరమైన మరమ్మతులను నాణ్యతతో చేపట్టాలని, అలాగే వాటికి సంబంధిం చిన అంచనాల ప్రతిపాదనలను నిర్దేశించిన గడువు లోపు పంపించాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని సంక్షేమ వస తి గృహాలు, గురుకుల పాఠశాలల అభివృద్ధిపై ప్ర త్యేక దృష్టి సారించిందని తెలిపారు. కనీస మౌలిక వసతుల కోసం అవసరమైన మరమ్మతులకు ప్రత్యే క నిధులు కేటాయించినందున, వాటిని ప్రణాళిక బద్ధంగా వినియోగిస్తూ పనులు నాణ్యతతో పూర్తి చే యాలని సూచించారు. పూర్తయిన వసతి గృహా లను స్థానిక ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధుల ద్వారా ప్రారంభించాలన్నారు. బాలికల వసతి గృహాలకు ప్రహరీ గోడల నిర్మాణాన్ని కూడా చేపట్టాలన్నారు. సమావేశంలో సాంఘిక సంక్షేమ, సాధికార అధికారి విక్రమ్‌కుమార్‌రెడ్డి, బీసీ సంక్షేమ అధికారి రాజేంద్ర రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాల సుబ్రమణ్యంరెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రాజా సోము, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఇంచార్జి వెంకటేశ్వరరావు, జిల్లా భూగర్భ గనుల శాఖ అధికారి, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి, మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల జిల్లా సమన్వయ కర్త రేష్మ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల జిల్లా సమన్వయ కర్త గీత, డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నెల్లూరు, అసిస్టెంట్ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

# తీరంలో రాజకీయ రాబందులు..!?

### ఎస్సీ నియోజకవర్గంలో పెచ్చు మీరిన పెత్తందారుల దోపిడీ..? ప్రజాస్వామ్యం పరిహాసం..! పేదల నైరాశ్యం..!!



చిట్టమూరు, మే 1 ప్రభాతవార్త:
రాష్ట్రంలో ఆర్థిక,రాజకీయ,సామాజిక,పారిశ్రామిక రంగాలకు ప్రసిద్ధి చెందిన తీరప్రాంత నియోజకవర్గాలైన గూడూరు ,సూళ్లూరుపేటలో రాజకీయ రాబందుల పెత్తనం పెచ్చు మీరిందన్న ఆరోపణలు విమ ర్శలు నిత్యం కథలుగా చర్చించుకుంటున్నారు.రాజకీయ పెత్తం దారుల దోపిడీకి బలవుతున్న పేదలు నైరాస్యంలో కొట్టుమిట్టా డుతుండగా ప్రజాస్వామ్యం పరిహాసం పాలవుతోందన్న విమర్శలూ వ్యక్తమవుతున్నాయి.నాడు సామంతులు రాజ్యాలను పంచుకున్నట్లు ప్రజాస్వామ్యంలోనూ కొందరు అధికార పార్టీ నాయకుల తీరు ప్రస్తుతం విమర్శలు పాలవుతోంది. నియోజకవర్గంలో నాలుగో వంతు ఆక్రమణలు,ప్రభుత్వ, ప్రైవేటు భూముల దందా,పకృతి వనరుల దోపిడీ యదేచ్ఛగా కొనసాగుతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.అధికారపక్షంలోని సామంతులు చట్టాలను చుట్టాలుగా మార్చుకొని అనుకూలంగా ఆదాయం వనరులుగా మార్చుకుని పలు అంశాల్లో యదేచ్ఛగా దందాలను కొనసాగిస్తు న్నారన్న విమర్శలూ ఉన్నాయి.ఏకంగా చట్టాలను ఉల్లంఘించి అనుచరులకు కట్టబెట్టేందుకు అధికారాన్ని అడ్డుపెట్టి ఆధిపత్యం చలయిస్తూ అవినీతి,అక్రమాలకు పాల్పడుతూ అందిన కాడికి దోచుకుంటున్నారన్న ఆరోపణలూ ఉన్నాయి.రాజులు రాజ్యాలను పంచుకున్నట్లు నియోజకవర్గంలోని మండలాలను అధికార పార్టీ నాయకులు మండలాల వారీగా నీకు కొన్ని,నాకు అన్నీ అన్న చందాగా పంచుకొని మరీ దందాలకు పాల్పడుతున్నారని అధికార పార్టీలోనే లుకలుకలు వినపడుతున్నాయి. ముఖ్యంగా సూళ్లూరుపేట నియోజకవర్గంలో వీధి కొళాయి ఏర్పాటు నుండి పెద్ద కాంట్రాక్ట్ వరకు అన్ని తమకన్నుల్లో జరగాలని గిరి గీసి,బరిలో దిగి రాజ్యాలు పంచుకున్నట్లు నియోజకవర్గం లోని కొన్ని మండలాలపై అధికార రాజకీయ పెత్తనం కొనసాగిస్తున్నారు.అధికారాన్ని అడ్డుపెట్టుకొని దందాలు ,అవినీతి అక్రమాలకు పాల్పడుతుండడం పార్టీ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారనుందన్న విమర్శలున్నాయి.పేదలకు, పెత్తందారులకు జరుగుతున్న యుద్ధంలో పార్టీని గెలిపించాలని వైకాపా అధినేత జగన్ రెడ్డి నాడు ఎన్నికల ప్రచారంలో చేసిన వ్యాఖ్యలను ఖండించి,పెత్తందారులపై యుద్ధం అంటూ బూటకపు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ అనుసరిస్తున్న రాచరికపు పోకడాలపై ప్రతిపక్షాల నుండి ప్రస్తుతం తీవ్ర విమర్శలు సైతం వ్యక్తమవుతున్నాయి. పేదల ఆస్తులు,సంపద లాక్కుంటూ ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేసి పీడిస్తున్నారని,సమాజంలో అధిక సంఖ్యలో ఉన్న జనాభాకు ఆస్తులు,సంపద పంచకుండా మోసం చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. రాష్ట్రంలో రాజకీయ,పారిశ్రామిక అభివృద్ధికి ఐకాన్ గా పేరొందిన సూళ్లూరుపేట నియోజకవర్గంలో రాజకీయ పెత్తనానికి చరమగీతం పాడాలని పలువురు కోరుతున్నారు.

## పల్లంపర్తిలో విషాదం

### ఈతకు వెళ్లి యువకుడు మృతి



చిట్టమూరు, మే 1, ప్రభాతవార్త
వేసవి తాపానికి కాసేపు నీటిలో సేదతీరుదాము అనుకున్న ఆ యువకుడును మృత్యువు గుంత రూపంలో కబలించింది. మధ్యాహ్నం వరకు కుటుంబ సభ్యులతో సంతోషంగా గడిపిన ఆ యువ కార్మికుడు కార్మికుల దినోత్సవంగా జరుపుకుంటున్న మే డే రోజునే ఇలా అర్ధాంతరంగా మృతి చెందడం పట్ల కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు సైతం కన్నీరు మున్నీరవుతున్నారు. చిట్టమూరు మండల పరిధిలోని తీర ప్రాంత గ్రామమైన పల్లంపర్తి లో ఈ సంఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన బట్ట నవీన్ 21 ఇంటర్మీడియట్ వరకు చదువుకుని తదుపరి చదువును ఆపేసి కుటుంబ పోషణ నిమిత్తం అపాచీ కర్మాగారంలో పనిచేస్తున్నాడు. గురువారం కార్మికుల దినోత్సవం సందర్భంగా కంపెనీలు సెలవు కావడంతో గ్రామంలోని దళిత కాలనీ సమీపంలో ఉన్న ఓ గుంత వద్దకు ఎండ నుంచి ఉపశమనం పొందేందుకు ఈతకు వెళ్ళాడు. లోతైన గుంత కావడంతోపాటు లోపల మొత్తం బురదమయం అవడంతో బురదలోని చిక్కుకొని ప్రాణాలు కోల్పోయాడు. చుట్టుపక్కల వారు గాలింపు చర్యలు చేపట్టడంతో గుంత లోపల శవమై కనిపించడంతో కుటుంబ సభ్యులు బోరున విలపించారు. మృతుడు నవీన్ కు తల్లిదండ్రులు మస్తానయ్య, రాజేశ్వరమ్మ ఉన్నారు. సమాచారం అందుకున్న ఎస్సై చిన్న బలరామయ్య పంచనామా నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## వ్యక్తి దారుణ హత్య





పాకాల, మే 1, ప్రభాతవార్త
పట్టపగలు అతి కిరాతకంగా వెంబడించి వేటకొడవలతో నరికి హత్య చేసిన దుండగులు. పాకాల మండలం దామలచెరువు పంచాయతీ దామలచెరువు చెందిన అశోక్(50)ను గుర్తు తెలియని వ్యక్తులు దామలచెరువు -మొగరాల మార్గ మధ్యంలో వ్యక్తిని దారుణంగా హత్య చేసిన సంఘటన గురువారం ఉదయం తొమ్మిది గంటల నలభైఐదు నిమిషాలకు చోటుచేసుకుంది. హత్య చేయబడిన వ్యక్తి మెడికల్ షాపు నిర్వహిస్తూ, మామిడికాయల వ్యాపారం చేస్తూ జీవనం సాగించేవాడు. మృతుడి భార్య అనిత కొత్తకోట ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సుగా విధులు నిర్వహిస్తుంది. రోజువారీగా విధి నిర్వహణ కోసం ఉదయం భర్త అశోక్‌తో ద్విచక్ర వాహనంలో వెళ్లి ఆసుపత్రి వద్ద అనితను వదిలి తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. పట్టపగలు అతి కిరాతకంగా వెంబడించి వేటకొడవలతో నరికి హత్య చేసిన దుండగులు. ఈ సంఘటనతో స్థానికల ప్రజలలో భయాందోళనకు గురి అవుతున్నారు.విషయం తెలుసుకున్న పాకాల సి.ఐ సుదర్శన్ ప్రసాద్, సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి, కేసు నమోదు చేసి వివరాలు సేకరిస్తున్నారు.

## తడలో ఘనంగా ఎఎస్ఆర్ సమ్మర్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం




తడలో ఎఎస్ఆర్ సమ్మర్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో తండ్రీ కూతురు

తడ, మే 1 ప్రభాతవార్త
తడలో గురువారం ఎఎస్ఆర్ సమ్మర్ క్రికెట్ టోర్నమెంట్‌ను సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ప్రారంభించారు. ఈ పోటీల్లో తొలిరోజు ఉత్సాహంగా పలు జట్లు పాల్గొన్నాయి. విన్నర్స్‌కు రూ.50 వేలు, రన్నర్స్‌కు రూ.30 వేలు, మూడవ బహుమతి రూ.20 వేలుగా ట్రోఫీలు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్‌లో పోటీలను ప్రారంభించి క్రీడాకారులందరినీ పరిచయం చేసుకున్నారు. ఆమె ప్రారంభోత్సవానికి సూచనగా బ్యాటింగ్ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో విజయశ్రీ మాట్లాడుతూ ఉత్సాహంగా క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని, ఎటువంటి చెదురుమదురు సంఘటనలకు తావు లేకుండా పోటీలు ముగించాలని చెప్పారు. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ద సిరీస్, బెస్ట్ బ్యాట్స్‌మెన్, బెస్ట్ బౌలర్, బెస్ట్ వికెట్ కీపర్‌గా ఎంపికైన వారికి అవార్డులు కూడా అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి నెలవల సుబ్రహ్మణ్యం, మండల అధ్యక్షుడు కొళవి రఘు, టిడిపి నాయకులు బొమ్మన్ పళణి, రవి, కె.సెల్వం, వేనాటి రాజారెడ్డి, చంద్రయ్య, పార్థసారధి, సుధాకర్, దేశప్పన్, మాజీ సర్పంచ్ జయకృష్ణ, తహశీల్దార్ శరత్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



క్రికెట్ పోటీలను ప్రారంభించి క్రీడాకారులను ఉత్సాహపరిచిన ఎమ్మెల్యే విజయశ్రీ

# పరిశ్రమలకు భూములివ్వం

### - పెట్రోల్ బాటిళ్ళతో రైతుల ఆందోళన

సత్యవేడు, మే 1 ప్రభాతవార్త:
సత్యవేడు మండల పరిధిలో ఏపీఐఐసీ ప్రత్యేక ఆర్థిక మండలి రెండవ విడత భూ సేకరణలో భాగంగా ఎల్‌జీ కంపెనీ కొరకు భూ సర్వేను కొల్లడం గ్రామ రైతులు బలవంతపు సర్వేలను ఆపాలంటూ పెట్రోల్ సీసాలతో సర్వేలను అడ్డుకుని రోడ్డుపై బైఠాయించిన సంఘటన చోటు చేసుకుంది. సత్యవేడు మండలం కొల్లడం గ్రామంలో గురువారం ఏపీఐఐసీ ప్రత్యేక ఆర్థిక మండలి రెండో విడత భూసేకరణ కొరకైన పనిలో భాగంగా నోటిఫైడ్ భూములను సర్వే చేయడం కొరకు తిరుపతి జిల్లా సర్వేఅరుణ్ కుమార్ ఆధ్వర్యంలో సుమారు 20 మంది సర్వేయర్లతో కూడిన బృందం కొల్లడం భూముల్లోకి ప్రవేశించగా విషయాన్ని తెలుసుకున్న స్థానిక రైతులు మూకుమ్మడిగా సర్వేయర్లను అడ్డుకుని ఎలాంటి అధికారికమైన ప్రకటనలు లేకఉండా రైతుల అనుమతులు లేకుండా పొలాలను సర్వే చేయడం బలవంతపు సర్వేలో అని ఈ సర్వేలను వెంటనే ఆపాలని ఇలాంటి ప్రక్రియ రాజ్యాంగ విరుద్ధమని అధికారులతో వాధించారు. మహిళా రైతులు పెట్రోల్ సీసాలతో వచ్చి ఈ సర్వేను ఆపకుంటే తాము ఆత్మహత్య చేసుకుంటామని మా పిల్లల భవిష్యత్ మా జీవనాధారం ఈ పొలాలేనని ఎలాంటి గ్రామసభలు లేకుండా దౌర్జన్యంగా మా పొలాలు మా వద్ద నుంచి తీసుకోవడం నేరమని ప్రశ్నించారు. ఒక దశలో రెచ్చిపోయిన రైతులు సర్వేర్లపై తిరగబడడంతో సర్వేర్లు అక్కడ నుంచి వాహనాలపై వెనక్కి మళ్లీ పారిపోయారు.

**న రహదారిని దిగ్బంధం చేసిన కొల్లడం రైతులు**

కొల్లడం గ్రామం నుంచి వెనక్కి వచ్చిన సర్వేర్ల బృందం రాళ్ళకుప్పం గ్రామంలో సమావేశమై ఉండడంతో సర్వేర్లు మరల కొనసాగిస్తారేమో అన్న ఆలోచనతో కొల్లడం రైతులు రాళ్ళకుప్పం గ్రామానికి చేరుకుని అక్కడ సత్యవేడు నుంచి శ్రీకాళహస్తికి వెళ్లే రహదారిపై బైఠాయించి సుమారు గంటసేపుపూర్తిగా దిగ్బంధం చేశారు. అప్పటికే సమాచారం అందుకున్న సత్యవేడు ఇన్‌చార్జి తహసీల్దార్ రాజశేఖర్, శ్రీసిటీ డీఎస్పీ పైడేశ్వరరావు తమ పోలీసు బృందంతో కలసి సంఘటనా స్థలాన్ని చేరుకున్నారు. రైతులు రహదారిపై అసౌకర్యాన్ని కలిగించకూడదని వెంటనే పక్కకు తప్పుకుని చర్చించుకోవాలని పైడేశ్వరరావు కోరగా రైతులు ఇక్కడే చర్చించాలంటూ పట్టు పట్టి తహసీల్దార్ రాజశేఖర్‌తో బలవంతుపు సర్వేలను వెంటనే ఆపాలని విన్నవించుకున్నారు. జిల్లా సర్వేయర్ అరుణ్‌కుమార్ తహసీల్దార్ రాజశేఖర్‌లో డీఎస్పీ పైడేశ్వరరావు సలహా మేరకు ఉన్నతాధికారులను సంప్రదించి గ్రామసభలు నిర్వహిస్తామని అనంతరం సర్వే కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. దీంతో శాంతించిన రైతులు స్వతహాగానిరసన విరమించుకున్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు నిరంజన్‌రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్‌రెడ్డి, విజయశంకర్‌రెడ్డి, కాశీ ప్రతాప్‌రెడ్డి, ఆర్.ఆర్.శ్రీనివాసులురెడ్డి, మురళీనాయుడు, పద్మమ్మ, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేస్తున్న రైతులతో మాట్లాడుతున్న పోలీసులు

## అర్ధరాత్రి దాటితే

# తిరుపతి రోడ్లపై కొత్తవ్యక్తులకు కష్టాలే !

### -వేలిముద్రలు తీసుకునే దిశగా పోలీసులు



తిరుపతి,మే 1 ప్రభాతవార్త:
యాత్రాస్థలం,ఆధ్యాత్మిక నగరంలో మరింత ప్రశాంతత, నేరాలనియంత్రణ లక్ష్యంగా జిల్లా పోలీసు యంత్రాంగం పనితీరు మార్చుకుంది. ఇందులో భాగంగా ఇప్పటికే తిరుపతిలో 24గంటలూ యాత్రికుల రాకపోకలతో కిటకిటలాడుతోంది. అయితే ఇకపై అర్ధరాత్రి దాటిన తరువాత అనుమానాస్పదంగా సంచరించే, కొత్తవ్యక్తులపై మరింత నిఘా ఉంచి వారి వేలిముద్రలు తీసుకునేందుకు పోలీసులు అడుగులు వేస్తున్నారు. తిరుపతి,తిరుమలలో నిత్యం తనిఖీలు చేయాలని, అనధికారిహాకర్ల భరతం పట్టాలని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు ఆదేశించారు. తిరుమలకొండదిగువన 3 సిసికెమెరాలు, కొండకు వేళ్ళేమార్గంలో 3 సిసికెమెరాలు ఏర్పాటు చేసి 24గంటలూ పర్యవేక్షణ చేయాలన్నారు. జిల్లాల మధ్య సమాచారం ఉంటే నేరస్తుల కదలికలను పసిగట్టి పట్టుకోవడం సులభమవుతుందన్నారు. కీలక ప్రదేశాల్లో నిరంతరం తనిఖీలు తప్పవన్నారు. ఇతర రాష్ట్రాలవారిని గుర్తించి వారివద్ద ఉన్న గుర్తింపుకార్డులతోబాటు వారి చిరునామాలు నిరంతరం తనికీ చేయాలన్నారు. ప్రతిరోజూ హోంస్టేలు, లాడ్జిలు,.హోటళ్ళలో తనిఖీలు చేయాలని అదనపుఎస్పీలు, డిఎస్పీలకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. వాహనాలను తనిఖీచేసి యాత్రికులును గుర్తించి అవసరమైతే వారి ఆధారాలు తీసుకోవాలని ఎస్పీ స్పష్టంచేశారు.

# ఘనంగా మే డే వేడుకలు !!

## కుప్పంలో కదం తొక్కిన కార్మిక దండు..
## కార్మిక లోకానికి ఎన్డీయే ప్రభుత్వం అండ - ఆర్టీసీ వైస్‌చైర్మన్

కుప్పం, మే 1 ప్రభాతవార్త

కార్మిక లోకానికి ఎన్డీయే ప్రభుత్వం అండగా ఉంటుందని ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. గురువారం కుప్పంలో కార్మికుల దినోత్సవాన్ని టిఎన్‌టియుసి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక చంద్రన్న భవన్ నుంచి వివిధ వర్గాల కార్మిక నేతలు, కార్మికులు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పెద్ద ఎత్తున బాణసంచా కాల్చారు. కార్మికుల ఐక్యత వర్థిల్లాలి అంటూ నినాదాలు చేశారు. అంతకు ముందు స్థానిక చంద్రన్న భవన్ వద్ద జరిగిన కార్యక్రమంలో పిఎస్ఎం మాట్లాడారు. సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కడ పి.డి. వికాస్




మర్మత్, రాష్ట్ర నేత డా॥ బిఆర్ సురేష్‌బాబు, మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్‌లు మాట్లాడుతూ కుప్పంలో కార్మికుల సౌకర్యార్థం ఆటోనగర్ ఏర్పాటుకు గాను ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడంతో పాటు స్థలాన్ని సైతం గుర్తించామన్నారు. అర్హులైన కార్మికులకు ప్రభుత్వ పథకాల్లో లబ్ది కలిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్మికులకు కూటమి ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. అనంతరం బస్టాండులో అన్నదానం జరిపారు.

కార్యక్రమాల్లో టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం, మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, రాష్ట్ర నేత గోపీనాథ్, మాజీ ఎంపిపి సా ంబశివం, కార్పోరేషన్ డైరెక్టర్ వేణుగోపాల్, కౌన్సిలర్లు సోమశేఖర్, జాకీర్, నేతలు కన్నన్,ఆర్ముగం, రవి, శివకుమార్, మాధవన్, సలామత్, డికెపల్లి మణి, మంజునాథ్, సంతోష్, సతీష్, జనసేన కోఆర్డినేటర్ నరేష్‌తో పాటు వివిధ వర్గాల కార్మిక నేతలు,

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## పోరాడితే పొయ్యేది...బానిస సంకెళ్ళే : కమ్యూనిస్టులు




చౌడేపల్లి, మే 1 ప్రభాతవార్త ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా సిఐటియు, ఎఐటియుసి, ఎపిడబ్ల్యుజెఎఫ్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. బస్టాండు,పంచాయతీ కార్యాలయాల వద్ద పంచా యతీ కార్మికులచేఏర్పాటుచేయబడ్డఎర్రజెండాలను ఆవిష్కరించారు. డప్పులు, బాణాసంచాలతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. పెట్టుబడిదారులు, బహు ళజాతి కంపెనీల చెప్పు చేతల్లోనే కార్మికులు అణచబడి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఆయా సంఘాల నాయకులు డాక్టర్ చంద్ర, బ్యాంకు రెడ్డెప్ప, వాసు, కృష్ణమూర్తి, బస్టాండు శేఖర్, కూర పర్తిశ్రీ నివాసులు,బిఎస్‌పిసురేష్,గోవిందయ్య, రామకృష్ణ, పంచాయితీ కార్మికులు, జర్నలిస్టు సోదరులు పాల్గొన్నారు.

## ఆడపిల్ల లేకుంటే సమాజం అమ్మలేని అనాథ అవుతుంది : పవన్



చౌడేపల్లి, మే 1 ప్రభాతవార్త ఆడపిల్లను వద్దనుకుంటే సమాజం అమ్మలేని అనాథ అవుతుందని వైద్యాధికారి పవన్‌కుమార్ అన్నారు. స్థానిక ఆరోగ్య కేంద్రంలో ఆడ శిశువును కాపాడుదాం-సృష్టిని రక్షిద్దాం అన్న కరపత్రాలను ఆవిష్కరించారు. 2011జనాభా లెక్కల ప్రకారం ప్రతి 1000మంది బాలురకు 931మంది బాలికలు మాత్రమే తెలియజేస్తున్నాయన్నారు. గర్భస్థ పిండ నిర్ధారణ పరీక్షలు చేయించుకొని ఆడ శిశువులను గర్భంలోనే చంపేసుకొంటున్నారనీ, అలా చేస్తే సమాజానికి అమ్మ దూరమవుతుందని ఆవేదన వ్యక్తం చేసారు. లింగనిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమన్నారు. మహిళల కోసం ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు రూపొందించి అమలు చేస్తోందన్నారు. ఆడబిడ్డను రక్షించి సమాజ హితవు కోరుదామన్నారు. సూపర్‌వైజర్ జమున, సునీత, జయమ్మ, న్యామాన్‌లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు



చౌడేపల్లి, మే 1 ప్రభాతవార్త నడుచుకొంటూ వస్తున్న వ్యక్తిని స్కూటర్ ఢీకొనడంతో గాయపడ్డ సంఘటన చౌడేపల్లిలో చోటు చేసుకొంది. బాధితుని కథనం మేరకు...సోమల మండలం పెద్దవుప్పరపల్లికి చెందిన మునీంద్ర(53) ఆమినిగుంట బస్‌స్టేజీ వద్ద రోడ్డు దాటుతుండగా తిరుపతి వైపు వెళుతున్న స్కూటర్ ఢీకొన్నది. ఈ ప్రమాదంలో మునీంద్రకు గాయాలయ్యాయి. గాయపడ్డ అతన్ని చుట్టుపక్కలవారు స్థానిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.

## ఘనంగా కార్మిక దినోత్సవ సంబరాలు

వి.కోట / రామకుప్పం, మే 1 ప్రభాతవార్త





ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని వి.కోట పట్టణం, రామకుప్పంలో కార్మికులు ఘన ంగా నిర్వహించు కున్నారు.వి.కోటలో హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్వర్యంలో ఈసందర్భంగా కార్మిక పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి అరుణ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.రామకుప్పంలో దేశం నేతలు, కార్మికులు ర్యాలీ చేపట్టారు. అనంతరం మిఠాయిలు పంచారు. కార్మిక నేత దివంగత స్వాతంత్ర్యసమరయోధుడు డా॥ రాజన్ కుటుంబీకులు పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేసి అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో నేతలు మున స్వామి, పత్ర నారాయణ, ఆనందరెడ్డి, నరసింహులు, ఆంజనేయరెడ్డి, రామూర్తి, రఫీ, జయశంకర్, విశ్వనాథ్, వెంకటాచలం, బాలరాజు, అవినాష్, సుబ్రి, ఆదిల్, మంజునాథ్, కార్మికులు పాల్గొన్నారు.

## రైతులకు రాయితీతో పరికరాలు పంపిణీ

రామకుప్పం, మే 1 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా అందించే రాయితీ వ్యవసాయ పరికరాలు, పనిముట్లను గురువారం రామకుప్పంలో తెదేపా నేతలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల పక్షపాతి సిఎం చంద్రబాబునాయుడు అన్నారు. రైతులు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నేతలు ఆనందరెడ్డి, ఆంజనేయరెడ్డి, సీతాపతి, గంట్లప్పగౌడు, రఫీ, గుర్రప్ప, వెంకట్రామగౌడు, కామరాజునాయక్, జయశంకర్, మనోహర్, గజేంద్ర, విశ్వనాథ్, వెంకటాచల ం, సుబ్రి, బాలరాజు, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## ఎంపిడిఓ రాజశేఖర్ బాబుకు మీడియా సన్మానం



కల్లూరు, మే 1, ప్రభాతవార్త పులిచెర్ల ఎంపీడీవో రాజశేఖర బాబును గురువారం మీడియా ప్రతినిధులు వివిఎన్ఆర్ న్యూస్ సీఈవో నారాయణరావు, వార్త విలేఖరి జయచంద్ర రెడ్డి, ఆంధ్ర పత్రిక విలేఖరి మహేశ్వర్ రెడ్డి, నేటి శుభోదయం విలేఖరి యశ్వంత్ రెడ్డి, వి ఎన్ ఆర్ న్యూస్ ఫోటోగ్రాఫర్ నాగేంద్ర సన్మానించారు. పులిచెర్ల డిప్యూటీ ఎంపీడీవోగా ఉన్న రాజశేఖర్ బాబుకు ఎంపీడీవోగా పదోన్నతి లభించింది. ఈ నేపథ్యంలో ఎంపీడీవో రాజశేఖర్ బాబును మీడియా ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఎంపీడీవో రాజశేఖర్ బాబు మాట్లాడుతూ గ్రామ సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని, ప్రభుత్వ పథకాల అమలులో, మీడియా పాత్ర గణనీయమని ఈ దిశగా మీడియా కృషి చేయాలని సూచించారు.

## ఘనంగా మే డే



కల్లూరు, మే 1, ప్రభాతవార్త పులిచెర్ల మండలం గొల్లపల్లి దళితవాడలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ జిల్లా కార్యదర్శి బండి పార్వతి ఆధ్వర్యంలో గురువారం మే డే కార్మికుల దినోత్సవం నిర్వహించారు. ఉపాధి హామీ చట్టం అమల కోసం గ్రామీణ కూలీలు చేస్తున్న డిమాండ్లను, ఉపాధి హామీ చట్టం గ్రామీణ కూలీల అప్పు కచ్చితంగా అమలు చేయాలి జాబ్ కార్డు కుటుంబానికి కాకుండా ప్రతి ఒక్క కార్మికుడికి ఇవ్వాలని, ప్రతి ఒక్కరికి ఏడాదికి 200 పని దినాలు డిమాండ్ లెటర్ ప్రకారం కోరిన తేదీలకు పని కల్పించాలని కోరిన రోజులకు పని కల్పించకపోతే నిరుద్యోగ భృతి చెల్లించాలి. పని వద్ద అన్ని సౌకర్యాలు నీడ తాగునీరు, ప్రథమ చికిత్స బాక్స్ తప్పనిసరి అని అన్నారు. గ్రామపంచాయతీ గ్రామసభల్లో పనులకు 7వ వేతన సంఘం సిఫారసు మేరకు కనీస వేతనం రోజుకు 850 రూపాయలుగా నిర్ధారించాలన్నారు. ఎండాకాలం సమ్మర్ అలవెన్స్ పునరుద్ధరించాలని, వారం లోపల వేతనాలు చెల్లించాలని, ఆలస్యం అయితే అపరాధ రుసుముతో చెల్లించాలన్నారు. మరణ మరణాలు సంభవించిన పనిచేయలేని స్థితికి వెళ్లిన నష్టపరిహారం 10 లక్షలు రూపాయలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మాట్లాడటం జరిగింది ప్రభుత్వంని ఈ డిమాండ్స్‌ని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కిషోరి బాలికల సాధికారితే లక్ష్యంగా విధులు

- కిషోరి వికాసం సమ్మర్ క్యాంపెయిన్ పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్ సుమిత్‌కుమార్



*చిత్తూరురూరల్, , మే 1 ప్రభాతవార్త:* కిషోరి బాలికల సాధికారితే లక్ష్యంగా క్షేత్ర స్థాయి నుండి పై స్థాయి వరకు అధికారులు విధులు నిర్వర్తించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ పిలుపునిచ్చారు. కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో గురువారం కలెక్టర్ సుమిత్‌కుమార్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటేశ్వరీతో కలిసి కిషోరి వికాసం సమ్మర్ క్యాంపెయిన్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రత్యేక సమ్మర్ క్యాంపెయిన్ గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో కిషోరి బాలికల సాధికారత కోసం రూపొందించబడిందన్నారు. విద్య యొక్క ప్రాముఖ్యత, ఋతుస్రావ ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం, ఉన్నత విద్య, కెరీర్ మార్గదర్శనం, బాల్య వివాహాలతో కలిగే దుష్ఫలితాలు, సైబర్ భద్రత, చైల్డ్ హెల్ప్ లైన్ సేవల వినియోగం, స్వీయ రక్షణ, ఆర్థిక నిర్వహణ, నాయకత్వం, నిర్ణయాధికారం, లింగ వివక్ష, పునరుత్పత్తి, ఆరోగ్యం, శారీరక వ్యాయామం, యోగా వంటి అంశాలపై కిషోరి బాలికలకు వేసవి సెలవుల్లో అంగన్‌వాడీ, సచివాలయ కేంద్రాల్లో షెడ్యూల్ మేరకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంపై సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తమ నియంత్రణలో పని చేసే ఫీల్డ్ స్థాయి సిబ్బందికి అవసరమైన సూచనలు, సలహాలు జారీ చేయాలన్నారు. కిషోరి వికాసం సమ్మర్ క్యాంపెన్‌ను శుక్రవారం నుండి ప్రారంభించి జూన్ 10వ తేదీ వరకు విజయవంతంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ క్రమంలో శుక్రవారం మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు వార్డు, గ్రామ సచివాలయాల పరిధిలో బాలల సంక్షేమ, సంరక్షణ కమిటీ సమావేశాలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశాల్లో గ్రామ, వార్డు స్థాయి వనరుల బృందం, మహిళా పోలీసు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఎఎన్ఎంలు, విఎ నాయకురాలు, సభ్యురాలు, విద్యా కార్యదర్శి హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి సుబ్రమణ్యం, లీగల్ ఆఫీసర్ వెంకటేశ, ప్రొటెక్షన్ అధికారులు శివ, రాధ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీవైస్‌చైర్మన్‌చే పెన్షన్ల పంపిణీ



కుప్పంరూరల్, మే 1 ప్రభాతవార్త ప్రభుత్వం ప్రతినెలా అందించే ఎన్టీఆర్ సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంను పైపాళ్యం గ్రామంలో ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం ప్రారంభించి స్వయంగా పలువురికి పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ల నగదును నాలుగువేలకు పెంచి అందిస్తున్న ఘనత సిఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. అర్హులకు త్వరలోనే ప్రభుత్వం పెన్షన్లు మంజూరు చేస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు సికె మణి, వల్లెప్ప, మాజీ ఎంపిసి ఛైర్మన్ సత్యేంద్రశేఖర్, మాజీ పార్టీ అధ్యక్షుడు సికె విజయ్, తెలుగుయువత రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి చెక్కునత్తం మణి, బిసి సెల్ అధ్యక్షుడు మురళి పాల్గొన్నారు.

## ఘనంగా మే డే



పుంగనూరు, మే 1, ప్రభాతవార్త పట్టణంలో పలు కార్మిక సంఘాలు మంగళవారం మే డే ఘనంగా నిర్వహించారు. ఏపీ రాష్ట్ర దళితుల సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం. శంకరప్ప మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వెనుకబడిన వర్గాల కుటుంబాల కార్మికులకు వేతనాలు చాలక ఇబ్బందులు పడుతున్నారనీ, పనిచేసి కష్టపడుతున్న కార్మికులకు వేతనాలు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు.బడుగు వర్గాలను ప్రభుత్వం గుర్తించి వారికి పథకాలను అందించాలని దళిత సంఘాలు కోరాయి. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లకు. సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్మికుల సంఘం అధ్యక్షులు అయుబ్, ఎస్సీ ఎస్టీ మానిటర్ కమిటీ రాజా, దళిత నాయకులు కుమార్, ఎస్. నాగరాజు, మార్లపల్లి సుబ్రమణ్యం, కంగా నెల్లూరు మేస్త్రి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదాన పథకానికి లక్ష విరాళం

కాణిపాకం, మే 1 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో అమలవుతున్న శాశ్వత నిత్యాన్నదాన పథకానికి భక్తురాలు గురువారం లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. ఈమేరకు నెల్లూరుకు చెందిన విజయలక్ష్మమ్మ అనే భక్తురాలు నిత్యాన్నదానంకు 1,00,116 రూపాయలను విరాళంగా అందజేశారు. దాతలు విరాళ మొత్తాన్ని దాతలు ఆలయ సూపరెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ రవిలకు అందజేశారు. దాతలకు ఆలయ సం ప్రదాయం ప్రకారం స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు.ఈకార్యక్రమంలో దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.



## తవణంపల్లె ఇన్‌చార్జి ఎంపీడీఓగా రాఘవేంద్రరాజు బాధ్యతల స్వీకరణ



*తవణంపల్లె, మే 1 ప్రభాతవార్త:* తవణంపల్లె మండల ఇన్‌చార్జి ఎంపీడీఓగా జి.రాఘవేంద్రరాజు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపీడీఓగా పనిచేస్తున్న అబ్దుల్ కలాం ఆజాద్‌ను ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా పెద్దతిప్పసముద్రం ఎంపీడీఓగా బదలీ కావడంతో ఆయన స్థానంలో తవణంపల్లె ఎంపీడీఓ కార్యాలయంలో ఏఓగా పనిచేస్తున్న ఎన్.రెడ్డిబాబు గత అక్టోబర్ 14 నుండి ఇన్‌చార్జి ఎంపీడీఓగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈనేపథ్యంలో మండల ఈఓపీఆర్డీలకు డిప్యూటీ ఎంపీడీఓ హోదా కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో మండల ఈఓపీఆర్డీ జి.రాఘవేంద్రరాజు ఇన్‌చార్జి ఎంపీడీఓగా గురువారం బాధ్యతలుస్వీకరించారు.బాధ్యతలుస్వీకరించినఎంపీడీఓనుపలువురు అధికారులు కలసి శుభాకాంక్షలు తెలిపారు.

## టువీలర్ల దొంగ అరెస్ట్..

3.5లక్షల విలువైన వాహనాలు స్వాధీనం

కుప్పం, మే 1 ప్రభాతవార్త



గుడుపల్లె మండలంలో గత నెలలో జరిగిన టువీలర్ల దొంగతనాలకు సంబంధించి నిందితుడ్ని అరెస్ట్ చేసినట్లు రూరల్ సిఐ మల్లేష్ యాదవ్ తెలిపారు. టువీలర్ల దొంగతనాలపై అందిన ఫిర్యాదులపై డిఎస్పీ పార్థసారథి ఆదేశాలతో తాను, గుడుపల్లె ఎస్సై శ్రీనివాసులు, ఐడి పార్టీ సిబ్బంది ప్రత్యేక బృందంగా ఏర్పడి కేసు దర్యాప్తు చేపట్టామన్నారు. గురువారం పొగురుపల్లి వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా కుప్పం మోడల్ కాలనీకి చెందిన సతీష్‌కుమార్ (30) అనే వ్యక్తి టువీలర్‌లో వస్తూ పోలీసుల్ని చూసి పారిపోయే యత్నం చేయగా అతన్ని పట్టుకుని విచారించగా టువీలర్ల చోరీ వ్యవహారం బయటపడిందన్నారు. నిందితుడ్ని అరెస్ట్ చేసి అతని నుంచి 3.50లక్షల విలువ చేసే రెండు ఎన్‌ఫీల్డ్ వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. చోరీ కేసు ఛేధించడం పట్ల జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు పోలీసుల బృందాన్ని అభినందించారు.

## రాజధాని నిర్మాణంతో భావి తరాలకు బంగారుభవిత

శాంతిపురం, మే 1 ప్రభాతవార్త



రాజధాని అమరావతి నగర నిర్మాణంతో భావితరాలకు బంగారు భవిష్యత్తు ఉంటుందని మాజీ ఎమ్మెల్సీ, తెదేపా అధికార ప్రతినిధి గౌనివారి శ్రీనివాసులు పేర్కొన్నారు. వైకాపా పాలనలో విధ్వంసంకు గురైన రాజధాని అభివృద్ధిని మరలా సిఎం చంద్రబాబునాయుడు పట్టాలెక్కిస్తున్నారన్నారు. 65వేల కోట్లతో 8352చదరపు కి.మీ.ల విస్తీర్ణంలో రాజధాని రూపుదిద్దుకుంటోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో రాగానే రాజధాని నిర్మాణ పనులు పరుగులు పెడుతున్నాయన్నారు. గతంలో ప్రజా రాజధాని అయిన అమరావతిని వైఎస్ జగన్‌రెడ్డి విధ్వంసం చేశారన్నారు. అమరావతిపై అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఇది తగదన్నారు. జగన్ తన పాలనలో అమరావతిని కుప్పకూల్చారని ఎక్కడి పనులు అక్కడే నిలుపుదల చేశారన్నారు.

## రైతుబిడ్డను మున్సిపల్ ఛైర్మన్ చేసింది సిఎం చంద్రబాబే

- వన్నియకులక్షత్రియ సంఘ నేతలు



కుప్పం,మే 1 ప్రభాతవార్త ఓ సాధారణ రైతు బిడ్డ అయిన సెల్వరాజ్‌ను కుప్పం మున్సిపల్ ఛైర్మన్ చేసిన ఘనత సిఎం చంద్రబాబునాయుడుకే దక్కుతుందని వన్నియకులక్షత్రియ సంఘ నేతలు పిసి సాంబశివ ం, జిఎం రాజు, కాణిపాకం వెంకటేష్, వేణుగోపాల్ తదితరులు పేర్కొన్నారు. గురువారం స్థానిక తెదేపా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సిఎం చంద్రబాబు ప్రజాస్వామ్యానికి విలువ ఇచ్చే వ్యక్తి అన్నారు. కుప్పం నియోజకవర్గంలో అత్యధికశాతం ఉన్న వన్నియకులక్షత్రియులను గుర్తించి పెద్దపీట వేశారన్నారు. సిఎం చంద్రబాబుకు తాము జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. ఈసందర్భంగా సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్, ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, రాష్ట్ర నేత డా॥ బిఆర్ సురేష్‌బాబు, కన్వీనర్ ఆర్.చంద్రశేఖర్‌లకు వారు కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్సార్సీ పాలనలో మున్సిపల్ ఎన్నికలు ఎలా జరిగాయో రాష్ట్ర ప్రజానీకానికి తెలిసిందేనన్నారు. గతేడాది సాధారణ ఎన్నికల్లో సైతం గెలుపుకై కోట్లు కుమ్మరించారన్నారు. ఎమ్మెల్సీ భరత్ ఓ సాధారణ వ్యక్తికి ఛైర్మన్ పదవి వస్తే సంతోషపడాలని సూచించారు. వైకాపాలో ఉన్న వన్నియకులక్షత్రియులు సైతం తెదేపాలోకి వస్తే కలసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. వన్నియకులక్షత్రియుల కోటా అయిపోయింది వారికి ఇంకేం రాదు అని కొందరు మాట్లాడుతున్నారని తమను సిఎం చంద్రబాబు ఏనాడూ వదులుకోరని స్పష్టం చేశారు. అనంతరం ఛైర్మన్ సెల్వరాజ్‌ను ఘనంగా సత్కరించారు.అనంతరం సిఎం చంద్రబాబు, డిసిఎం పవన్ కళ్యాణ్, మంత్రి కొల్లు రవీంద్ర ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో నేతలు ఎవి రవి, ఈశ్వర్, పార్థసారథి,చంద్రశేఖర్,మురళి,ధనశేఖర్,షణ్ముగం,నాగేంద్ర,సతీష్,అశోక్, గోవిందరాజులు పాల్గొన్నారు.

## వైఎస్ జగన్‌ను కలసిన కౌన్సిలర్ హఫీజ్



కుప్పం, మే 1 ప్రభాతవార్త మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మున్సిపల్ కౌన్సిలర్ ఎస్‌డి హఫీజ్ మర్యాదపూర్వక ంగా కలిశారు. తాడేపల్లిలో కుప్పం నేతలతో వైఎస్ జగన్ సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా హఫీజ్ పుట్టిన రోజు వేడుకలను వైఎస్ జగన్ సమక్షంలో జరుపుకున్నారు. ఈసందర్భంగా జగన్ హఫీజ్‌కు కేక్ తినిపించి జన్మదినశుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ భరత్, మాజీ రెస్కో ఛైర్మన్ సెంథిల్‌కుమార్ పాల్గొన్నారు

## డయాలసిస్ వ్యాధిగ్రస్తుడికి పెన్షన్ మంజూరు



కుప్పం, మే 1 ప్రభాతవార్త కుప్పం కొత్తపేట 13వ వార్డులో డయాలసిస్ వ్యాధితో బాధపడుతున్న శేఖర్ అనే వ్యక్తికి ప్రభుత్వం పదివేల రూపాయల పెన్షన్ మంజూరు చేసింది. గురువారం కొత్తపేట టిడిపి ఇన్‌చార్జ్ ముఖేష్ (అప్పు), స్థానిక నేతలు శేఖర్‌కు పెన్షన్ సొమ్ము అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద వ్యక్తి డయాలసిస్ వ్యాధితో బాధపడుతుంటే పెన్షన్ మంజూరు చేసిన సిఎం చంద్రబాబునాయుడు, ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, క్లస్టర్ ఇన్‌చార్జ్ సత్యేంద్రశేఖర్‌లకు కృతజ్ఞతలుతెలిపారు. కార్యక్రమంలో నేతలు మునెప్ప, మణి, లోకేష్, నాటారు కృష్ణన్, మహేంద్ర, సిబ్బంది జయరాంరెడ్డి, అమరనాథరెడ్డి, మాధవి, అనిల్ పాల్గొన్నారు.

## కార్మికులకు సత్కారం



శ్రీరంగరాజపురం, మే 1 ప్రభాతవార్త:

విలాస వరహాపురం పంచాయతీ పారిశుధ్య కార్మికులు, సిబ్బందిని ప్రపంచ కార్మికుల దినోత్సవం పురస్కరించుకుని గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకుడు సాస్కృతిక సమితి కోశాధికారి పైనేని మురళీ శాలువతో సన్మానించి, మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల శ్రమిస్తుండటంతో సమాజంలో ప్రజలందరు ఆనందంగా జీవిస్తున్నారన్నారు. పారిశుధ్య కార్మికులప్రజాసేవలోతమ జీవితాలను గడుపుతున్నారన్నారు గ్రామ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం కావాలి : ఏఐటీయూసీ

విజయపురం, మే 1 ప్రభాతవార్త:




మేడే స్ఫూర్తితో ఉద్యోగ కార్మిక హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కోదండయ్య పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రమైన విజయపురంలో ర్యాలీ నిర్వహించారు. ప్రాణ త్యాగం చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను 8 గంటల పని విధానాలకు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. ఆశ వర్కర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుజాత, ఏఐటీయూజీ మండల రవి, ఏసుపాదం, ఎండీఎం జిల్లా సహాయ కార్యదర్శి పరిమళ, నాయకులు సలీన, భువన, లత, మునిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కోసలనగరం పరిసరాల్లో పరిశ్రమల స్థాపనకు అనుకూలం : ఎమ్మెల్యే

విజయపురం, మే 1 ప్రభాతవార్త:



మండలంలోని కోసలనగరం పరిసరాల్లో పరిశ్రమల స్థాపనకు అనుకూలంగా ఉందని నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పేర్కొన్నారు. గురువారం కోసలనగరం ఇండస్ట్రీ యల్ పార్క్ ప్రాంతంలో పారిశ్రామిక ఔత్సాహిలతో సమావేశం నిర్వహించారు. పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే పారిశ్రామిక ఔత్సాహికులకు ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామన్నారు. అనంతరం కోసలనగరంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా తెలపాలని అంటూ కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అగస్త్య సోలార్ కంపెనీ ప్రతినిధులు, తహసీల్దార్ కిరణ్, మండల సర్వేయర్ శేఖర్, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## కేవీబీ పురంలో ఘనంగా మేడే వేడుకలు

కేవీబీ పురం, మే 1 ప్రభాతవార్త:



సీఐటీయూ కార్మిక సంస్థ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన కేవీబీ పురంలో గురువారం ఘనంగా మేడే ఉత్సవాలు నిర్వహించారు. సీఐటీయూ జెండాను అంగన్‌వాడీ జిల్లా ఇన్‌చార్జి కార్యదర్శి రాజేశ్వరి ఎగురవేశారు. మండల కేంద్రమైన కేవీబీ పురం మోడల్, అంగన్‌వాడీ కేంద్రంలో బాల సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలచే నిర్వహించారు. అనంతరం పలువురు బాలికలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ రాజేశ్వరి, సీఐటీయూ నాయకుడు నాగరాజు, పాండూరు మునీశ్వరి, ధర్మరాజుల రెడ్డి, దేవి, అరుణ, దిగువపుత్తూరు అంగన్‌వాడీ కేంద్రం ఆయా వేదావతి, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేపు శ్రీవిద్య డిగ్రీ కళాశాలలో మెగా జాబ్‌మేళా

పుత్తూరు రూరల్, మే 1 ప్రభాతవార్త:

పుత్తూరు మున్సిపాలిటీలోని గోవిందపాళెంలో శ్రీ విద్య డిగ్రీ కళాశాలలో మేజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మే 3న శనివారం ఉదయం 9 గంటల నుంచి 30 ప్రముఖ ఎంఎన్‌సీ కంపెనీల్లో ఐటీ, నాన్ ఐటీ మ్యానుఫ్యాక్చరింగ్ విభాగాల్లో 1500పైగా ఉద్యోగాలను నియామకం చేయనున్నట్లు మేజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్లేస్‌మెంట్ ఆఫీసర్ పి.వెంకట ప్రసాద్ తెలియజేశారు. చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాలోని ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, ఫార్మసీ,పాలిటెక్నిక్, ఇంజనీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ కోర్సులు పూర్తిచేసిన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఉద్యోగ అవకాశాలు పొందాలని శ్రీవిద్య డిగ్రీ కళాశాల ఛైర్మన్ జి.ఉమామహేశ్వర్ తెలియజేశారు. వివరాల కోసం 7780323736, 966000801, 9885190475 ఫోన్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

## వైభవంగా ధ్వజారోహణం



పుత్తూరు రూరల్, మే 1 ప్రభాతవార్త:

పుత్తూరు పట్టణంలోని శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా గురువారం ఉదయం ఆలయంలో ధ్వజారోహణం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. స్వామి, అమ్మవార్లను ప్రత్యేక పుష్పాలతో అలంకరించి పూజలు చేశారు. మంగళ వాయిద్యాల నడుమ స్వామి, అమ్మవార్లను ఆలయ ప్రదక్షిణం కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రి విద్యుత్ దీపాలంకరణ ప్రత్యేక పుష్పాలతో అలంకరించి స్వామి, అమ్మవార్లను చంద్రప్రభ వాహనంపై పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు స్వామి, అమ్మవార్లకు మంగళ హారతులు ఇచ్చి పూజలు చేశారు.

## పుత్తూరులో ఘనంగా మేడే ఉత్సవాలు

పుత్తూరు రూరల్, మే 1 ప్రభాతవార్త:




స్థానిక పుత్తూరు పట్టణంలో ఏఐటీయూసీ పుత్తూరు పట్టణ కార్యదర్శి గోపి ఆధ్వర్యంలో అంబేడ్కర్ సర్కిల్ వద్ద హమాలి వర్కర్స్ గేటు పుత్తూరు వద్ద ఆటో వర్కర్స్, టాక్సీ వర్కర్స్ మున్సిపల్ కార్మికులు ఆధ్వర్యంలో మేడే ఘనంగా నిర్వహించుకున్నారు. కేక్ కట్ చేసి, మజ్జిగ ప్యాకెట్లు పంచారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జయరామ చంద్రయ్య, సీపీఐ పార్టీ పుత్తూరు పట్టణ కార్యదర్శి మహేష్, మున్సిపల్ వర్కర్స్ నాయకులు విజయకుమార్,ముని, మోమన్, గోపి, ఆటో యూనియన్ అధ్యక్షులు మనీ, శ్రీరాములు, రవి, హమాలి వర్కర్స్ మరణ, ముని, అంకయ్య, బాలాజీ, టాక్సీ వర్కర్స్ గిరి, షణ్ముగం, కార్మికులు పాల్గొన్నారు.

## ఘంటసాల విగ్రహానికి ప్రత్యేక అభిషేకాలు

**తిరుపతి(రవాణ),మే 1 ప్రభాతవార్త** నెలమొదటిన తిరుపతిలోని ఘంటసాల విగ్రహానికి గురువారం ఉదయం రాయలసీమ రంగస్థలి కళాకారులు పాలాభిషేకం చేసి,విశేష పుష్పాంజలి ఘటించారు. అమరగాయకుడు,తెలుగువారి మదిలో చిరస్థాయిగా నిలిచిన ఘంటసాల ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయుడని రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాధరెడ్డి కొనియాడారు. భవానీనగర్‌కూడలిలో ఉన్న ఘంటసాల విగ్రహానికి రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాధరెడ్డి, కళాకారులు కెవన్ రాజా, అక్కిపల్లి మునికృష్ణయ్యయాదవ్, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, ఆంజనేయులు, చంద్రశేఖర్, కస్పాపద్మనాభం, ఉపాధ్యాయుడు తిరుమలయ్య, ఆదిస్వామి తదితరులు పుష్పాంజలి ఘటించారు. ఘంటసాల అభిమానులు ఆదిగురుస్వామి, ఉదయభాస్కర్‌రెడ్డిని సన్మానించారు.

## అలుపెరగని సూరీడు మన కార్మికుడు

పాకాల, మే 1, ప్రభాతవార్త



పాకాల మండలంలో మిన్నంటిన మే డే సంభరాలు. పాకాల మండలంలోని అసంఘటిత కార్మికులు గురువారం రోజున ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ని ఘనంగా జరుపుకున్నారు. శ్రమనే నమ్ముకున్న భవణ నిర్మాణ కార్మికులు, తమ రెక్కల కష్టంతో ఎండైనా వానైనా పట్టెడన్నాన్ని మన అందరికోసం పండించే సేద్యగాడు. చమటను చిందించి సంతోషాలకు సంబరాల్లో కానరాడు మా ఈ సూరీడు కార్మికుడు. పొట్ట కూటి కోసం వలస వెళ్లే బాటసారి వీడు. కూలి పనుల వేటగాడు, తన కష్టంతో కొండలను పిండి చేసే భీముడు వీడు. ప్రతి కళ లలో నైపుణ్యం చూపే కళాకారుడు అతడే ప్రపంచ కార్మికుడు అలుపెరగని సూరీడు. పాకాల నగరంలో కార్మిక దినోత్సవం పురస్కరించుకుని సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.

## తిప్పారెడ్డికి నారాయణగౌడ్ జ్ఞాపిక అందజేత



**తిరుపతి విద్య, మే 1 ప్రభాతవార్త** డాక్టర్ అంబేద్కర్ గ్లోబల్ లా ఇన్స్టిట్యూట్ అధినేత తిప్పారెడ్డి తమిళనాడులోని భారత్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ లా విభాగంలో పీహెచ్డీ సిద్ధాంత గ్రంధాన్ని సమర్పించినందుకు ఆ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్న సందర్భంగా ఆంధ్రప్రదేశ్ బీసీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పర్చూరు నారాయణ గౌడ్ తిప్పారెడ్డిని న్యాయ కళాశాలలో కలిసి అభినందనలు తెలిపారు.డాక్టర్ నారాయణ గౌడ్ మాట్లాడుతూ స్నేహశీలి,మృదు స్వభావి పేద బడుగు బలహీన విద్యార్థుల ఆశాజ్యోతి తిప్పారెడ్డి డాక్టరేట్ ఆదుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు.15 వేల మంది న్యాయవాదులు,60 మంది జడ్జీలు,90 మంది లా అధికారులను ఈ సమాజానికి అందించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.

## ఎస్వీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌కి అభినందనలు



**తిరుపతి విద్య, మే 1 ప్రభాతవార్త** ఎస్వీ మెడికల్ కాలేజీ నూతన ప్రిన్సిపాల్ డాక్టర్.జె.రాధకి అభినందనలు తెలియజేసిన హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ రాష్ట్ర స్టేట్ ఆర్గనైజింగ్ కమీషనర్ తుంగ శ్రీకాంత్ గురువారం ఎస్వీ మెడికల్ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన డాక్టర్.జె.రాధని ఎస్వి మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ ఛాంబర్లో హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ రాష్ట్ర సభ్యులు గౌరవ పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.తుంగ శ్రీకాంత్,పుల్లూరు దయాకర్,జిల్లా ఆర్గనైజింగ్ కమీషనర్ గుణిశెట్టి వెంకట సుమంత్,స్కౌట్ మాస్టర్లు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రేపటి నుంచి ఎన్ఎస్ఈయూలో యూజీ,పీజీకి ధరఖాస్తులు ఆహ్వానం

**తిరుపతి విద్య మే 1 ప్రభాతవార్త** జాతీయ సంస్కృత వర్సిటీలో యూజీ(శాస్త్రి), పీజీ (ఆచార్య) కోర్సులకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వర్సిటీ అధికారులు తెలిపారు. నాన్ ఎన్ యా ఈ టీ (నేషనల్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్) కింద వర్సిటీలో యూజీ,పీజీ కోర్సులలో 40శాతం సీట్ల భర్తీ కోసం ఆసక్తిగల అభ్యర్థులు శనివారం నుంచి జూన్ 6వ తేదీవరకు ధరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.అర్హులైన విద్యార్థులు ఎన్ఎస్ యూ అధికారిక వెబ్సైట్లో ఆన్లైన్లో ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఎన్ యూ ఈటీ ప్రవేశ పరీక్ష ద్వారా వర్సిటీలో 60శాతం సీట్లను భర్తీ చేస్తారు.మిగిలిన 40శాతం సీట్ల భర్తీ కోసం రెండవ విడదత కౌన్సిలింగ్ ద్వారా నేరుగా వర్సిటీ ఆధ్వర్యంలో యూజీ, పీజీ ప్రవేశాలను చేపట్టనున్నారు.

## పారిశుద్ధ కార్మికులతో సహపంక్తి భోజనం...



**రేణిగుంట, మే 1 ప్రభాతవార్త** ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా గురువారం రేణిగుంట పంచాయతీ కార్యాలయంలో జనసేన శ్రీకాళహస్తి ఇన్చార్జ్ వినుత కోట పంచాయితీ కార్మికులను ఘనంగా సత్కరించారు. కార్మికులతో కలిసి పారిశుద్ధ పనులను పాలుపంచుకున్నారు. అనంతరం కార్మికులకు భోజనాలు వడ్డించి వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కార్మికులకు కర్షకులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జనసేన నేతలు చంద్రబాబు , జనసేన సీనియర్ నేత నగరం భాస్కర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎరుపుమయంగా మారిన రేణిగుంట

రేణిగుంట, మే 1 ప్రభాతవార్త

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే పురస్కరించుకొని రేణిగుంట పట్టణంలోని పలు ప్రాంతాలు మండలంలోని అనేక గ్రామాల్లో కార్మిక కర్షక శక్తిని తెలియజేస్తూ గురువారం అరుణ పతాకాలు నింగిలో విజయ దరహాసం చేశాయి . రేణిగుంట పట్టణంలో వామపక్ష అనుబంధ ఏఐటియుసి, సిఐటియు నేతలు కార్మికులతో కలిసి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అంతకుముందు వివిధ ప్రాంతాల్లో పార్టీ జెండాలను ఎగరవేసి లాల్ సలాం చేశారు. రేణిగుంట విమానాశ్రయం వద్ద ప్రీపెయిడ్ టాక్సీ అసోసియేషన్ సభ్యులు జెండా ఎగరవేసి ఎయిర్పోర్ట్ డైరెక్టర్ భూమి నాదన్ ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుండి వచ్చిన శ్రీవారి భక్తులను ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గమ్యస్థానాలకు చేరుస్తున్న డ్రైవర్లను అభినందించారు. కార్యక్రమంలో ఎయిర్పోర్ట్ సిఐఎస్ఎఫ్ కమాండ్మెంట్ బహుదూర్, సి ఎస్ ఓ రాజేంద్రప్రసాద్, కమర్షియల్ డిపార్ట్మెంట్ మేనేజర్ కచప్, టెర్మినల్ మేనేజర్ మణిదీప్, ప్రిపేర్ టాక్సీ గౌరవ అధ్యక్షులు షఫీ, రిజ్వాన్, సైదుల్లా, ప్రీపెయిడ్ టాక్సీ అధ్యక్షులు షబ్బీర్, సెక్రెటరీ షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపార ప్రణాళికలపై పోస్టర్ ప్రజంటేషన్



**తిరుపతి, మే 1 ప్రభాతవార్త:** పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం ఐఐసి ఇన్నోవేషన్ కౌన్సిల్ వ్యాపార ప్రణాళికలపై పోస్టర్ ప్రజంటేషన్ పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమాన్ని ఐఐసి సభ్యురాలు డాక్టర్ అనిత, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం డాక్టర్ పి.స్నేహలత, బయోసైన్సెస్ సెరికల్చర్ విభాగం డాక్టర్ ఎ.సువర్ణలత నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వర్సిటీ ఉపకులపతి ఆచార్య వెన్నం ఉమ, ఐఐసి ఉపాధ్యక్షుడు ఆచార్య నాగరాజు, కన్వీనర్ ఆచార్య జి,రజిత,కో కన్వీనర్ డాక్టర్ జి.లత,ఆచార్య శోభారాణి ,బయోసైన్సెస్, సెరికల్చర్ విద్యార్థినులు పాల్గొన్నారు. విద్యార్థినులు పోస్టర్ ప్రజంటేషన్‌లను మూల్యాంకనం చేయడానికి బాహ్యనిపుణుడిగా మన్సూర్‌ఆలీ వ్యవహరించారు.

## మే డే స్ఫూర్తితో హక్కులను సాధిద్దాం

తిరుపతి హెల్త్, మే 1 ప్రభాతవార్త ః



శ్రమ జీవుల హక్కుల సాధనకై గల మెత్తి ఉద్యమించిన మేడే స్ఫూర్తితో మెకానిక్ కార్మికుల అభ్యున్నతే లక్ష్యంగా హక్కుల సాధనకై ఐక్యతతో ఉద్యమిద్దామని తిరుపతి టూవీలర్స్ మెకానిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆవుల మునిరెడ్డి పిలుపునిచ్చారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో ఓ ప్రైవేట్ పంక్షన్ హాల్‌లో గురువారం ఘనంగా మేడే వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్మికులందరికీ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి జలంధర్, నాయకులు లక్ష్మణరావు, ప్రభు, గురు ఆచారి, బాబు, సోమశేఖర్, కేశవ, రాము, మెకానిక్ సభ్యులు పాల్గొన్నారు.

## మెకానిక్ సమస్యల పరిష్కారానికి కృషి

తిరుపతి హెల్త్, మే 1 ప్రభాతవార్త ః

మెకానిక్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని శ్రీ బాలాజీ టువీలర్స్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు తెలిపారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి కూటమినేతలుపెద్దసంఖ్యలోపాల్గొన్నారు.కూటమి నేతలు, అసోసియేషన్ నేతలు, సభ్యులు పాల్గొన్నారు.

## సత్యవేడు నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచండి

**సత్యవేడు, మే 1 ప్రభాతవార్త:** సత్యవేడు మండలంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఉమ్మడి చిత్తూరు తిరుపతిజిల్లా సెక్రటరీ, మాజీ తిరుపతి తుడా ఛైర్మన్, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ ఛైర్మన్ గొల్ల నరసింహయాదవ్, సీఎం చంద్రబాబునాయుడులకు కృతజ్ఞతలు తెలిపారు. గురువారం మేడే పురస్కరించుకుని కార్మిక దినోత్సవ సందర్భంగా మర్యాదపూర్వకంగా తమ నివాసంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు పద్మనాభ రాజు, కొండూరు బాలరాజు కలసి శాలువలతో సత్కరించారు. వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయుటకు కృషి చేయాలని, అభివృద్ధి తోడ్పాలంటూ నియోజకవర్గం పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి



శ్రీకాళహస్తి, మే 1 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయం రెండోగేటు వద్ద గుర్తు తెలియని వ్యక్తి(30-35) మృతిచెంది ఉన్నట్లు సమాచారం అందిందని అర్బన్ సిఐ గోపి తెలిపారు. మృతుడు నలుపు రంగు లోయర్, బ్లూమరియు లేత ఆకుపచ్చ రంగు గడులు కలిగిన షర్టు ధరించి ఉన్నాడని ఇతను మేస్త్రీపని వల్ల జీవనం సాగిస్తున్నట్లు తెలుస్తోందన్నారు. ఆచూకీ తెలిసిన వారు 9440796762, లేదా స్టేషన్ రైటర్ 9849718530కు ఫోన్ చేయాలని సిఐ తెలిపారు. మృతదేహాన్ని ఏరియా ఆస్పత్రిలోని మార్చురీకి తరలించినట్లు తెలిపారు.

## ఏపిసీడ్స్‌లో ఘనంగా మేడే వేడుకలు



**శ్రీకాళహస్తి, మే 1 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి ఏపి సీడ్స్ కార్యాలయంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్మిక యూనియన్ టిఎన్‌టియుసిలో విలీనం చేసుకుని టిఎన్జీయుసి జెండా ఆవిష్కరణ యూనియన్ నాయకులు ఈశ్వర్‌రెడ్డి నిర్వహించారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి టిఎన్జీయుసి జిందాబాద్ అంటూ హమాలీల యూనియన్ వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఏపిసీడ్స్ హమాలీల యూనియన్ టిఎన్జీయుసి అధ్యక్షుడు ఈశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కార్మికుల దినోత్సవం సంతోషంగా జరుపుకోవాల్సి ఉండగా నేడు కార్మికుల ఉపాధికోసం పనిచేయాల్సి వస్తోందన్నారు.ఏపిసీడ్స్ మేనేజర్ వైఖరి మూలంగా పనులు లేకుండా పోయాయని ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి జోక్యం చేసుకుని రైతులకు కార్మికులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మునెయ్య, గురవయ్య, హరిబాబు, చెంగల్రాయులు, మోహన్, శివ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌సిపి కార్యాలయంలో మేడే వేడుకలు



**శ్రీకాళహస్తి, మే 1 ప్రభాతవార్త** పట్టణంలోని వైఎస్ఆర్‌సిపి కార్యాలయంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు సురేష్ ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిధిగా శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరుతారకశ్రీనివాసులు పాల్గొన్నారు. ముందుగా ఆటో యూనియన్ నాయకులు ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు సాధనమున్నారాయల్, యువజన అధ్యక్షులు శ్రీవారి సురేష్, మాజీ కౌన్సిలర్ ఉత్తరాది శరవణకుమార్, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు ఫథాన్‌ఫరీద్, వెంకటేశ్వర్లు, రమేష్, అస్లాం, జులేషా, గౌస్‌బాషా, ఫజల్, షబ్బీర్, ఉస్మాన్, మస్తాన్, ఆటోయూనియన్ నాయకులు దస్తగిరి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే దినోత్సవం



**శ్రీకాళహస్తి, మే 1 ప్రభాతవార్త** మేడే సందర్భంగా శ్రీకాళహస్తి డివిజన్-2 క్లస్టర్-3నందు కార్మికుల దినోత్సవాన్ని శానిటరీ ఇన్స్‌పెక్టర్ ఎన్. బాలకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కార్మికుల ఆధ్వర్యంలో మేడే సంబరాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు, సిపిఎం నాయకులు గురవయ్య, గోపి, యూనియన్ నాయకులు హరినాథ్, జాన్, కొండమ్మ, తిరుపాల్, శారదమ్మ, మురళీకృష్ణ, మేస్త్రీలు అనిల్, ఉదయ్‌కుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కోర్టుకు హజరైన చక్రాల ఉష



శ్రీకాళహస్తి, మే 1 ప్రభాతవార్త

గత వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వంలో అక్రమ కేసుల్లో భాగంగా గురువారం కోర్టుకు హజరైన చక్రాల.ఉష, మిన్నల్‌రవి, సుబ్బయ్య, కోబాకలక్ష్మణ్, రామకృష్ణ, తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతోంది. ఈ అక్రమ కేసులు ఎప్పుడు కొట్టివేస్తున్నారా అని ఎదురు చూస్తున్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమనిధి ఏర్పాటు చేయాలి



**తిరుపతి విద్య, మే 1 ప్రభాతవార్త** మే డే సందర్భంగా బాలాజీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం కొర్ల గుంటలో మే డే జెండాను యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు తంగ వేలు మేస్త్రి జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ సంఘం యొక్క కార్మికులు తిరుపతి నగరానికి అభివృద్ధిలో ప్రత్యక్షంగానో పరోక్షంగాను భాగస్వాములుగా ఉన్నారని, అలాంటి కార్మికులకి ఉండడానికి తిరుపతి నందు సొంత ఇల్లు లేదని, ప్రభుత్వం కార్మికులందరికీ మూడు సెంట్లు భూమి ఇవ్వాలని కోరుకుంటున్నామన్నారు. యూనియన్ అధ్యక్షులు మళ్ల కుప్పం శేఖర్ మాట్లాడుతూ ఎంతోమంది కార్మికుల ప్రాణ త్యాగాలు ఈ మేడే జరుపుకోవడానికి కారణమన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు అల్లాబక్ష, చిరంజీవి,ప్రధాన కార్యదర్శి జె రమణ, కోశాధికారి బండి సుబ్రహ్మణ్యం,కార్యవర్గ సభ్యులు జగన్నాథం, జేవి రమణ,కార్యదర్శి కుప్పరాజు,కార్యవర్గ సభ్యులు చలపతి, మోహన్,బాలాజీ, రమేష్ నాయుడు,హరి, గోవిందరాజులు గుంజ శ్రీనివాస్,గుంజ రాజశేఖర్,కుమార్, విజయ్ కుమార్ సీనియర్ నాయకులు కృష్ణమూర్తి,శీను,ముని రాజా భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన కంచి బ్రహ్మాజ్ఞాని విశ్వనాధుల స్వామి ఉత్సవం



**నారాయణవనం, మే 1 ప్రభాతవార్త :** మండలంలోని అరణ్యంకండ్రిగ పంచాయతీ కైలాసకోనలో వెలసిన కంచి బ్రహ్మాజ్ఞాని విశ్వనాధుల స్వామి వారి 51వ గురుపూజోత్సవం వేడుకలు గురువారం నుంచి ఘనంగా ప్రారంభమైనది. సాయంత్రం 6గంటలకు ఓంకారం(ధ్వజారోహణం) జరిగింది, రాత్రి 7గంటలకు ధ్యాన కార్య క్రమం జరిగింది. మరుసటి రోజు 2వ తేది శుక్రవారం ఉదయం 6గంటలకు పాదపూజ, 7.30గంటలకు కలశపూజ, 9గంటలకు అభిషేకం, 11గంటలకు మహేశ్వరిపూజ, మంత్రోచ్చారణ, అన్నదాన కార్యక్రమాలు జరుగనుంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు దీనాదయాళ్లనాయుడు, జనరల్ సెక్రటరీ కార్యదర్శి యు రవి, ఉపాధ్యక్షులు వెత్రి సెల్వి, ఉప కార్యదర్శి గోపినాథం, కోశాధికారి వి. రఘుపతిరెడ్డిలు పాల్గొన్నారు.

## ఎఐటియుసి ఆధ్వర్యంలో ఘనంగా మే డే సంబరాలు



**నారాయణవనం, మే 1 ప్రభాతవార్త :** కార్మికుల దినోత్సవం మే డేను పురస్కరించుకొని సిపిఐ అనుబంధ సంఘమైన ఎఐటియుసి ఆధ్వర్యంలో బిల్డింగ్ వర్కర్స్ బిల్డింగ్ వర్కర్స్ గురువారం నారాయణవనంలో ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఎఐటియుసి జెండాను ఎగురవేశారు. అనంతరం సుమారు 300మంది కార్మికులకు అన్నదానం చేశారు. ఒకరికొకరు మే డే శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిద్దంశెట్టి చంద్రబాబు, సిపిఐ కార్యదర్శి మహేష్, మండల చేనేత సంఘం అధ్యక్షులు బాబు, దాము, టికె వెంకటేష్, చిరంజీవి, శేఖర్, నాగర్జున, శేషాద్రి, కార్మికులు పాల్గొన్నారు.

## పాలమంగళం ఉత్తరపుకండ్రిగలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**నారాయణవనం, మే 1 ప్రభాతవార్త :** మండలంలోని పాలమంగళం ఉత్తరపుకండ్రిగలో మే మేను పురస్కరించుకొని అంబేద్కర యూత్(ఎవైసిసి) ఆధ్వర్యంలో సమ్మర్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమైనది. ఎంట్రీ ఫీజు 1999గా నిర్ణయించారు. గురువారం నుంచి ప్రారంభమైన ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో మొదటి బహుమతి 33333, రెండవ బహుమతి 22222, మూడవ బహుమతి 11111లను అందించడం జరుగుతుందన్నారు.



తిరుపతి జిల్లా కలెక్టర్ చాంబర్ నందు పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, సత్యవేడు డెక్కలి, చిల్లకూరు విద్యార్థిని విద్యార్థులను అభినందించి వారికి ప్రశంసా పత్రాలు అందజేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్



కిషోర్ బాలిక వికాసం వేసవి శిక్షణా కార్యక్రమాల ప్రణాళిక గోడ పత్రికను జేసీ శుభం బన్సల్‌తో విడుదల చేస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్

*తిరుపతి కలెక్టరేట్, ప్రభాతవార్త*

## మేడే న ఎన్టీఆర్‌కు నివాళి

**తిరుపతి, మే 1 ప్రభాతవార్త:** కార్మిక దినోత్సవాన తిరుపతిలో టిడిపి నేతలు ఎన్టీఆర్‌విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గురువారం ఉదయం ఇన్‌ఛార్జి ఎం.సుగుణమ్మ, నగర పార్టీ అధ్యక్షుడు వట్టికుంట చినబాబు, నాయకులు బుల్లెట్‌రమణ, బిజి కృష్ణయాదవ్, మన్నెం శ్రీనివాసులు, జనార్దన్, కరాటేచంద్ర, కుమారమ్మ, మహిళలు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## అన్‌లైన్ మోసానికి బలైన విద్యార్థి

తిరుపతిరూరల్, మే 1 ప్రభాతవార్త:

సైబర్ నేరగాళ్లు ఉచ్చులోపడి తల్లి, కుమారుడు రూ.6.56లక్షల పోగొట్టుకున్న సంఘటన తిరుపతిరూరల్లో జరిగింది. తిరుపతిరూరల్ మండలం పెరుమాళ్ళపల్లి గ్రామ పంచాయతీ కొప్పరవాండ్ల పల్లికి చెందిన మెకానికల్ డిప్లొమా విద్యార్థి స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెడితే అధిక లాభాలు వస్తాయని, వాట్సప్ లింక్స్, ఫేక్ యాప్ యాప్‌లో రూ.6,56,607 లక్షల రుపాయాలు పెట్టుబడి సైబర్ నేరగాళ్ల చేతిలో దారుణంగా మోసపోయారు. స్టాక్ మార్కెట్‌లో లాభాలు వచ్చిన సొమ్మును విత్‌డ్రా చేసుకోవాలంటే మరో రూ.10లక్షల రుపాయాలు ఇన్వెస్ట్ చేయాలని డిమాండ్ చేయడంతో మోసపోయమని గ్రహించి, 1930 హెల్ప్‌లైన్ డెస్క్ ఫిర్యాదు చేసారు. ఫిర్యాదు ఆధారంగా తిరుపతిరూరల్ సి.ఐ.చిన్నగోవింద్ కేసు నమోదు చేసారు.

## ప్రజల కోరుకున్న సమయానికే రిజిస్ట్రేషన్స్

**తిరుపతిరూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో స్లాట్ బుకింగ్ -సబ్ రిజిస్ట్రార్ విజయకుమార్**



**తిరుపతిరూరల్, మే 1 ప్రభాతవార్త:** ప్రజలు కోరుకున్న సమయానికి రిజిస్ట్రేషన్ చేసుకునే వెసుల బాటును రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని తిరుపతిరూరల్ సబ్ రిజిస్ట్రార్ సి.విజయకుమార్ తెలిపారు. తిరుపతిరూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో స్లాట్ బుకింగ్ రిజిస్ట్రేషన్స్ ప్రారంభమైనాయి. ఈ సందర్భంగా సబ్ రిజిస్ట్రార్ మాట్లాడుతూ కొనుగోలుదారులు, విక్రయదారులు, సాక్షులు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సందర్శన సమయం ముందుగనే ప్రణాళిక నిర్వహించవచ్చునని తెలిపారు. స్లాట్ బుకింగ్‌ను పబ్లిక్ డేటా ఎంట్రీ (పిడిఇ) సిస్టమ్, అధికారిక వెబ్‌సైట్, క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చునని తెలిపారు. తిరుపతిరూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రతిరోజు ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5:30గంటల వరకు స్లాట్ బుకింగ్ ద్వారా 39 రిజిస్ట్రేషన్స్ చేసుకోవచ్చునని తెలిపారు. కార్యాలయ పనివేళలలో రోజూ నిర్ణీయత సమయంలో ఏడు దఫాలుగా స్లాట్ బుక్ చేసుకోవచ్చునని తెలిపారు. స్లాట్‌కి 10 నిమిషాలు సమయం ఉంటుందని, గంటకు ఆరుగురు చొప్పున ఆరు విడతలలో 36మంది, భోజన విరామ సమయంలో ముగ్గురు స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చునని తెలిపారు. తొలిరోజున 40 స్లాట్ ద్వారా 40 రిజిస్ట్రేషన్స్ జరిగినట్లు తెలిపారు. స్లాట్ బుక్ చేసినప్పుడు రెడ్‌కలర్, ఇండికేషన్ కనిపిస్తే స్లాట్ అందుబాటులో లేదని, గ్రీన్ కలర్ వస్తే స్లాట్ అందుబాటులో ఉందని సంకేతం ఇస్తుందని తెలిపారు. స్లాట్ బుకింగ్ ద్వారా పారదర్శకంగా రిజిస్ట్రేషన్స్ జరుగుతాయని తెలిపారు.

## వెటర్నరీలో అధ్యాపకులకు కీలక బాధ్యతలు

**తిరుపతి విద్య, మే 1 ప్రభాతవార్త** ఎస్వీ వెటర్నరీ కళాశాలలో 2025-26 వ విద్యాసంవత్సరానికి సంబంధించి పలువురు అధ్యాపకులకు కీలక పదవులు అప్పగించారు. ఈ మేరకు అసోసియేట్ డీన్ డాక్టర్ జగపతి రామయ్య గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.ఇందులో బాయ్స్ హాస్టల్ వార్డెన్ గా డాక్టర్ బి రాంబాబు నాయక్,గర్ల్స్ హాస్టల్ వార్డన్ గా డాక్టర్ ఆరే లక్ష్మీ కవిత, ఓఎస్ఏగా డాక్టర్ వినోద్ కుమార్, ప్లేస్మెంట్ ఆఫీసర్ గా డాక్టర్ కే సుధీర్ నియమితులయ్యారు. అలాగే యూజీ,పీజీ అకడమిక్ అడ్వైజర్స్ డాక్టర్ ఆర్ వేణు,డాక్టర్ జి గంగరాజును,బాయ్స్ , గర్ల్స్ హాస్టల్ అడిషనల్ వార్డన్ గా డాక్టర్ తిరుపతి రెడ్డి,డాక్టర్ స్రవంతి,ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లుగా చైతన్య కుమార్,శ్వేతక్రాంతి, తేజ,శ్వేతలను నియమించారు.

## 20 నుంచి ఎల్ఎల్ఎమ్ పరీక్షలు

**తిరుపతి విద్య, మే 1 ప్రభాతవార్త** ఎస్వీయూ పరిధిలోని లా కళాశాలలో ఎల్ఎల్ఎమ్ తొలి సెమిస్టర్ పరీక్షలు ఈనెల 20వ తేదీ నుంచి నిర్వహించేందుకు షెడ్యూల్ విడుదల చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ రాజామాణిక్యం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు గురువారం నుంచి ఈనెల 9వతేదీ లోపు పరీక్షల ఫీజును ఆన్లైన్లో చెల్లించి ధరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

## ఆదివారం డిగ్రీ పరీక్షలు యాధావిధిగా జరుగుతాయి

**తిరుపతి విద్య, మే 1 ప్రభాతవార్త** నీట్ పరీక్ష నేపథ్యంలో ఆదివారం జరిగే డిగ్రీ 2వ, 4వ సెమిస్టర్ పరీక్షలు యాధావిధిగా కొనసాగుతాయి.ఇందులో సందేహం ఏమి లేదు. కేవలం ఎస్వీ ఆర్ట్స్ కళాశాల,ఎస్ జి ఎస్ ఆర్ట్స్ కళాశాల, పద్మావతి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో జరగనున్న ఆదివారం జరగనున్న పరీక్షలను సర్దుబాటులో భాగంగా ప్రక్కనున్న జూనియర్ కళాశాలలో నిర్వహించేందుకు ఏర్పాటు చేశాం. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాటు చేస్తున్నామని ఎస్వీయూ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ రాజామాణిక్యం తెలిపారు.

## ఘనంగా మేడే వేడుకలు



బుచ్చినాయుడు కండ్రిగ, మే 1 ప్రభాతవార్త:

మేడే దినోత్సవం పురస్కరించుకుని మండల కేంద్రం లోని బస్టాండ్ సమీపంలో మండల సీపీఐ కార్యదర్శి కత్తి ధర్మయ్య ఆధ్వర్యంలో సీపీఐ జెండా ఎగురవేసి మేడే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆయన మాట్లాడుతూ కార్మికుల శ్రమ దోపిడీ జరగకుండా 8 గంటల పని హక్కు చట్టం, శ్రమకు తగిన కూలీ, రాజ్యాంగపరంగా కూలీలకు కల్పించిన హక్కుల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో కార్మికులు చంద్రమ్మ, వెంకట కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలి : ఎమ్మెల్యే

వడమాలపేట, మే 1 ప్రభాతవార్త:



మహిళలు ఆర్థిక ప్రగతి సాధించినప్పుడే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పేర్కొన్నారు. గురువారం వడమాలపేట ఎంపీడీవో కార్యాలయంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజనరీ నాయకత్వం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి మహిళ తనలోని శక్తిని గుర్తించి ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేయాలని కోరారు. టైలరింగ్ శిక్షన పూర్తి చేసుకున్న వారికి ఉచితంగా కుట్టు మిషన్, సర్టిఫికెట్ అందజేస్తామని తెలిపారు. అంతకు ముందు ఆయన వడమాలపేటలో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శేషగిరిరావు, ఈవోపీఆర్డీ దయసాగర్, ఏవో విజయకుమార్, ఎంఈవో తులసిరామ్, జడ్పీటీసీ మురళీధర్‌రెడ్డి, వెంకటయ్య, లక్ష్మిప్రసన్న, హేమావతి, శివరాయల్, కుమార్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల త్యాగాల ప్రతిఫలమే మే డే

-తెదేపా బిసి విభాగం

శ్రీకాళహస్తి, మే 1 ప్రభాతవార్త



తమ న్యాయమైన హక్కులకోసం రక్తం చిందించి పోరాడి సాధించుకున్న కార్మికుల త్యాగాల ప్రతిఫలమే మే డే అని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం నాయకులు పేర్కొన్నారు.తమ ప్రాణాలను త్యాగం చేసి కార్మికులకు 8గంటల పనిదినాన్ని సాధించి పెట్టినందుకు గుర్తుగా జరుపుకునే అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక పూసల వీధి కూడలిలో తెలుగుదేశంపార్టీ విభాగం ఆధ్వర్యంలో కార్మికుల త్యాగాలను స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించి అనంతరం పలువురు కార్మికుల సమక్షంలో అంబలి పంపిణీచేశారు. పలువురు కార్మికులు, ప్రజలకు ఎండవేడిమిలో ఉపశమ నానికి అంబలి పంపిణీచేశారు. కార్యక్రమంలో దశరధాచారి, మిన్నల్‌రవి, రావిళ్ళమునిరాజనాయుడు, డా.యం. ఉమేష్‌రావు, సుబ్బయ్య, కాసరం రమేష్, మాజీ కౌన్సిలర్ డా.నివేదిత మోరే, పేటబాలాజీరెడ్డి, డివి.నారాయణ, ఖాదర్‌బాషా, మునిరాజయాదవ్, వజ్రంకిషోర్, మహబూబ్‌బాషా, కోటచంద్రశేఖర్, ప్రభాకర్, నవీన్, రాజ, భాస్కర్, మణి, శేఖర్,మురళీకృష్ణ, ఆనంద్‌గౌడ్, కృష్ణమూర్తి, రమేష్, ప్రభాకర్, వంశీ, బాలయ్య,వెంకటస్వామి,లోకేష్‌రెడ్డి,కిరణ్,సయ్యద్‌చాంద్‌బాషా,రియాజ్, అస్మత్, సులేమాన్ పాల్గొన్నారు.

## పట్టణాధ్యక్షుని ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



**శ్రీకాళహస్తి, మే 1 ప్రభాతవార్త** 32వ వార్డు బిపి అగ్రహారం మలుపు వద్ద స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ బిసి సెల్ అధ్యక్షులు పోలూరుశ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో మే డే సందర్భంగా చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి టిడిపి పట్టణ అధ్యక్షులు విజయకుమార్ క్లస్టర్ ఇన్‌ఛార్జి కంటా రమేష్‌లు ముఖ్యఅతిధులుగా పాల్గొని మజ్జిగ పంపిణీచేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు.టిడిపి నాయకులు షాబుద్దీన్, బాలయ్య, లోకేష్, వెంకటరమణ, ఎంఎస్‌రెడ్డి, దొరబాబు, కెవి.ప్రతాప్, మురళీ, గోపియాదవ్, గంగిరెడ్డి, భాస్కర్, మునెయ్య, మహేష్, గంగాధరం, అస్సలాం, చందు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా పార్టీ కార్యాలయం, షాదీమహాల్‌లో మేడే వేడుకలు

.తొట్టంబేడు, మే 1 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ఉన్న షాదీ మహల్‌లో మేడే వేడుకలు టూవీలర్ అసోసియేషన్ అధ్యక్షులు అంజద్‌బాషా ఆధ్వర్యంలో ఘనంగా కేక్‌కట్‌చేసి సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు విజయకుమార్ మరియు మైనార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షాకిరాలీ పాల్గొని కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టూవీలర్స్ కమిటీ సభ్యులు జయ, మహేష్, మోహన్, తెదేపా మైనార్టీ నాయకులు షఫీ, గోపినాధ్, వాసునాయుడు, శివ తదితర కార్మికులు పాల్గొన్నారు. కాళ పట్టణంలోని తెదేపా కార్యాలయంలో మేడే వేడుకలను పట్టణ అధ్యక్షుడు జి.విజయకుమార్‌నాయుడు, మరియు టిఎన్‌టియుసి పట్టణ అధ్యక్షుడు అల్లం రవీంద్రనాయుడు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించారు.

# వాడవాడలా ఘనంగా మే డే వేడుకలు




గూడూరు, మే 1 ప్రభాతవార్త : మే డే స్ఫూర్తితో కార్మికుల హక్కులను కాపాడుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి జి.శశి కుమార్. గూడూరు మే డే స్ఫూర్తితో కార్మికుల హక్కులను కాపాడుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జి. శశి కుమార్ పేర్కొన్నారు. మే డే సందర్భంగా గూడూరు పట్టణంలోని మున్సిపాలిటీ,పాత బస్టాండ్, 24 సొసైటీ కార్యాలయం పక్కన, బైపాస్ కూడలి, గాంధీ నగర్, కోర్టుసెంటర్, తదితర ప్రాంతాల్లో సీపీఐ నాయకులు 11 జెండాలను ఆవిష్కరించారు. అనంతరం సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి జి.శశి కుమార్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న కార్మికవర్గం పండుగ మేడే విజయవంతంగా జరుగుతుందన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు సివిఆర్ కుమార్ మాట్లాడుతూ అంతా ఏకమై తమ హక్కులను సాధించుకోవాలని కార్మికులకు పిలుపునిచ్చారు. అనంతరం ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ పోరాటాలతోనే కార్మికులు తమ హక్కులు ను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జి. శశి కుమార్, రైతు సంఘం జిల్లా నాయకులు సి.వి.ఆర్ కుమార్, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి నారాయణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు రాఘవులు, యాకోబు, ఏడుకొండలు, చిన్న కొండయ్య, వెంకట కృష్ణ, చంటి, శివ, భవన నిర్మాణ కార్మికులు రాజ, శ్రీను, వెంకటయ్య, ముఠా యూనియన్ నాయకులు వెంకటయ్య, చెంచయ్య, ఆటో కార్మికులు విక్రమ్, రమేష్, దశయ్య, లక్ష్మమ్మ, కిష్టయ్య, గిరి, కార్తీక్, గోవిందు, గౌస్ బాషా, బైపాస్ ఆటో యూనియన్ కార్మికులు శ్రీనివాసులు , శ్రీనివాసులు, ఉమర్ భయ్, ప్రసాద్, సంధని, మల్లి, సురేష్, శివ మణి, రాజేష్, వెంకటేశ్వర్లు, రవి, సురేంద్ర, ఉదయ్, విజయ్, అమర్నాథ్, అంకయ్య, మోహన్, సీనీ, డానీయేల్, శ్రీనివాసులు, చిన్నారులు అమృత, బాన్సీవిత్ తదితరులు పాల్గొన్నారు.

**మే డే సందర్భంగా భారీ అన్నదానం:**

మే డే సందర్భంగా పట్టణంలోని జాతీయ రహదారి కూడలి వద్ద బైపాస్ ఆటో వర్కర్స్ యూనియన్, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి నారాయణ, ఏఐటియుసి బైపాస్ ఆటో వర్కర్స్ యూనియన్ కార్యదర్శి శ్రీనివాసులు ఆధ్వర్యంలో చలివేంద్రం, భారీ అన్నదానం నిర్వహించారు. ఈ అన్నదానం, చలివేంద్రం కార్యక్రమాలను గూడూరు రూరల్ ఎస్సై మనోజ్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి జి.శశికుమార్ మాట్లాడుతూ పోరాటాల తోనే కార్మికుల సమస్యలకు పరిష్కారం అని పేర్కొన్నారు. మే డే సందర్భంగా సుమారు 800 వందల మందికి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఇటువంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయం అని రూరల్ ఎస్.ఐ మనోజ్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జి.శశి కుమార్, ఆటో వర్కర్స్ యూనియన్ సభ్యులు శ్రీనివాసులు, ఉమర్ బాయ్, ప్రసాద్, సంధని, మళ్ళీ, సురేష్ , శివ మని, రాజేష్, వెంకటేశ్వర్లు, రవి, సురేంద్ర, ఉదయ్, విజయ్, అమర్నాథ్, అంకయ్య, మోహన్, సీనీ, డానీయేల్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బపై మహిళలకు అవగాహన



చిల్లకూరు, మే 1 ప్రభాతవార్త : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వడ్డిపాలెం అంగన్వాడీ కేంద్రం నందు తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ ఆదేశానుసారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఆరాఫత్ ఆధ్వర్యంలో డిప్యూటీ డెమో కిరణ్ కుమార్ గురువారం వడదెబ్బపై మహిళలకు అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ ఈ వేసవిలో రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందువలన వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంల వరకు ఎండకు తిరగకుండా ఇంటి పట్టునే ఉండాలని అన్నారు. మంచి నీళ్ళు, ఉప్పు కలిపిన మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణం వంటివి అధికంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రవికుమార్ సూపర్ వైజర్, సలీమ, పోలమ్మ, రామ్ మోహన్, హరి కృష్ణ ఆరోగ్య కార్యకర్తలు, ప్రభావతి, కామాక్షి, మంజుల, సావిత్రి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే కురుగొండ్ల



వెంకటగిరి, మే 1 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేదలు సంతోషంగా ఉండాలని ప్రతి నెల ఒకటో తేదీ నాటికే పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. వెంకటగిరి పట్టణం నాలుగో వార్డు బీసీ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఎమ్మెల్యే రామకృష్ణ పంపిణీ చేశారు. సీఎం చంద్రబాబునాయుడు పేదల కళ్ళల్లో ఆనందం చూడాలని పెన్షన్లు ప్రతి నెల ఒకటో తేదీ ఉదయాని కేరుతున్నట్లు తెలిపారు. ఆయన వెంట కమిషనర్ వెంకట్రామిరెడ్డి, సిఐ ఏవి రమణ, మాజీ ఏంసి చైర్మన్ రాజేశ్వరరావు,పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్రడైరెక్టర్ గంగాధర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాజేశ్వరరావు, మాజీ పట్టణ పార్టీ అధ్యక్షులు ఆనంద్, మాజీ కౌన్సిలర్ మునుగోటి విశ్వనాథులు పాల్గొన్నారు.

## హనుమాన్ శోభాయాత్రను విజయవంతం చేయాలి

వెంకటగిరి, మే 1 ప్రభాతవార్త : పాతకోట ఆంజనేయస్వామి దేవస్థానం నందు ఈనెల 22వ తారీకు హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ శోభా యాత్రకు సంబంధించి నటువంటి వాల్ పోస్టర్ని ఆవిష్కరించడం జరిగింది. విశ్వోదయ కాలేజీ గ్రౌండ్‌లో నుండి వెంకటగిరి పురవీధులు మీదుగా కాశీ విశ్వనాథ స్వామి దేవస్థానం వరకు హనుమాన్ శోభాయాత్ర జరుగుతుందని హనుమాన్ శోభాయాత్ర నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ ఆవుల రామాంజనేయులు, ఆర్ఎస్ఎస్ చోడవరి రామకృష్ణ, సమరసత ఫౌండేషన్ విజయలక్ష్మి,వివిధ పార్టీ నాయకులు ఢిల్లీ బాబు, మంకు ఆనంద్, రామారావు అనిల్, తోట కృష్ణయ్య, విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షులు నర రవి, కార్యదర్శి అలిమిలి మల్లికార్జున, సహ కార్యదర్శి సుధాకర్, నిర్మల్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు. ఫోటో

## కృష్ణారెడ్డి మృతి పార్టీకి తీరని లోటు



వెంకటగిరి, మే 1 ప్రభాతవార్త : మాజీ సర్పంచి పుల్లూరు కృష్ణారెడ్డి మృతి పార్టీకి తీరంలోని వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి తెలిపారు. పారవోలు గ్రామ పంచాయతీకి చెందిన మాజీ వైఎస్సార్సీపీ సర్పంచ్ కృష్ణారెడ్డి మరణించినారని తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి పార్థవ దేహానికి పూలమాలేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట ఎంపీటీసీ శ్రీదేవి, మండల కన్వీనర్లు ప్రసాద్ రెడ్డి, చింతల శ్రీనివాసులు రెడ్డి తదితరులు ఉన్నారు.

## 5242 మందికి పెన్షన్ల పంపిణీ : ఎంపీడీవో



వాకాడు, మే 1 ప్రభాతవార్త : మండలంలో మే నెల ఒకటవ తారీఖున ప్రభుత్వ రెండు కోట్ల 22 లక్షల 99 వేల రూపాయలు 5242 వృద్ధులకు, వితంతులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. మండలంలోని గొల్లపాలెం గ్రామంలోని ఎంపీడీవో శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ నాయకులు సన్నారెడ్డి ప్రసాద్‌రెడ్డి చేతుల మీదుగా వితంతుకు 4000 రూపాయలు పెన్షన్ పంపిణీ చేశారు.కార్యక్రమం లో డిజిటల్ అసిస్టెంట్ మౌనిక, మహిళా పోలీస్ అమూల్య, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## దొంగపట్టాలైతే నిగ్గు తేల్చండి : సవాల్ విసిరిన రైతులు



కోట, మే 1 ప్రభాతవార్త : మండలం కొత్తపట్నం పంచాయతీలో క్రిస్ సిటీకి ప్రభుత్వం రైతుల వద్ద నుంచి వందలాది ఎకరాలు తీసుకుందని, అయితే పరిహారం విషయంలో రైతులకు అన్యాయం జరుగుతుందని తమ నాయకుడు పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి రైతుల తరపున మాట్లాడారని రైతులు అన్నారు. గురువారం కోట మండలం శ్రీనివాససత్రం వద్ద రైతులు విలేఖరులతో మాట్లాడారు. పరిహారం విషయంలో రైతులకు అన్యాయం జరుగుతుందని తమ నాయుడు పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి రైతుల తరపున మాట్లాడి అర్హులైన రైతులకు న్యాయం చేయాలని కోరారని చెప్పారు. అయితే దొంగ పట్టాలు సృష్టించు కున్నారని కొంతమంది తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడటం సరికాదని విమర్శించారు. గతంలో కూడా తోళ్ల పరిశ్రమ పెట్టాలని నాట కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తే రైతులంతా కలిసి వ్యతిరేకించడం వలన తోళ్ల పరిశ్రమను మరో ప్రాంతానికి తరలించారని గుర్తు చేశారు. అధికారులు సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు.

## మృతుని కుటుంబానికి సహాయం చేయండి

కోట, మే 1 ప్రభాతవార్త : మండలం తిన్నెలపూడి నారుమిట్ట గిరిజన కాలనీకి చెందిన శీనయ్య రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. ఆ మేరకు గురువారం మృతదేహం వద్ద బంధువులు, కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఆందోళన చేపట్టారు. కుటుంబానికి పెద్ద దిక్కు మరణించడంతో ఆ కుటుంబం రోడ్డున పడిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీకి చెందిన కార్యకర్త మృతిచెందితే కనీసం పార్టీ నాయకులు వచ్చి పరామర్శించకపోవడం బాధాకరమన్నారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ టిడిపి మహిళా ఉపాధ్యక్షురాలు గండవరం సుష్మారెడ్డి కోరారు.

**ఐటిఐలో దరఖాస్తు చేసుకోండి:**

: మండలం చిట్టేడులో ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలో మొదటి విడత అడ్మిషన్లు కోసం దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ రాజేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఈ నెల 25 ఆఖరు తేదీ అని చెప్పారు. మరిన్ని వివరాలకు 8008583423 సంప్రదించాలని కోరారు.

## తడలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ



తడ, మే 1 ప్రభాతవార్త : పంచాయతీ పరిధిలో గురువారం ఉదయం సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కామిరెడ్డి మురళీరెడ్డి, టిడిపి నాయకులు బొమ్మన్ పళణి, ఆర్.నీలకంఠం, రవి, కాశీ, ఏడుమల్లై, ఎంపిడిఓ నెల్లూరు విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం తడ గ్రామంలోని పురాతన ఆలయం శ్రీనివాస పెరుమాళ్‌ను విజయశ్రీ, పార్థసారథి దంపతులు దర్శించుకున్నారు.

## తడలో వాడవాడలా మే డే సంబరాలు



తడ, మే 1 ప్రభాతవార్త : పారిశ్రామిక వాడ అయిన తడలో గురువారం 139వ ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని కార్మికులు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక భారత కమ్యూనిస్టు పార్టీ, అనుబంధ సంఘం ఏఐటియుసి ఆధ్వర్యంలో పలుచోట్ల ఎర్రజెండా ఎగురవేసి మిఠాయిలు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. పార్టీ నియోజకవర్గం నేత సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల కార్యదర్శి ఓ.కుమార్ తదితరులు ప్రసంగించారు. కారూరు, కారూరుమిట్ట, పూడి, బోడిలింగాలపాడు, తడకండ్రిగ తదితర చోట్ల కార్మిక దినోత్సవంలో సిపిఐ, ఎఐటియుసి నాయకులు, ఆటోకార్మిక నాయకులు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు, వీధి వ్యాపార సంఘం నాయకులు పాల్గొన్నారు. వెంకటేశ్, చల్లయ్య, రాజా, ఏడుమలై, రమణయ్య, లవకుశ ఇందులో ఉన్నారు.

## ఆకట్టుకున్న అర్జున తపస్సు



తడ, మే 1 ప్రభాతవార్త : మండలం వాటంబేడుకుప్పంలో జరుగుతున్న శ్రీ ధర్మరాజస్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల్లో గురువారం మధ్యాహ్నం అర్జున తపస్సు కార్యక్రమం భక్తులను విశేషంగా అలరించింది. తపస్సు మానుపై అర్జున వేషధారి కూర్చొని తపస్సు చేయడం, ఆయనను పరీక్షించడానికి శివుడు తరలి రావడం, వీరిద్దరి మధ్య యుద్ధం ఘట్టాలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఈశ్వరునితో యుద్ధం తర్వాత అర్జునుడు పాశుపతాస్త్రం పొందడం, కాలకేయ సంహారం వంటి ఘట్టాలు విశేషంగా తిలకించారు. మధ్యాహ్నం ఎండను సైతం లెక్కచేయకుండా అర్జున తపస్సు కార్యక్రమానికి ఆంధ్రా, తమిళనాడు ప్రాంతాల నుంచి ఎక్కువ మంది తరలివచ్చారు. గ్రామపెద్దలు బొమ్మన్ పళణి, శ్రీధర్, గంగాధరం, గురునాథం, మాణిక్యం, షణ్ముగం, జయరామయ్య, ధనంజయ, ఏకాంబరం తదితరుల ఆధ్వర్యంలో ఇక్కడ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. గురువారం జరిగిన అర్జున తపస్సు కార్యక్రమంలో తాంగి విజయ్ తపస్సు వేషధారిగాను, బొమ్మన్ వేదయ్య ఈశ్వర వేషధారిగాను ఆకట్టుకున్నారు.

## గోకులకృష్ణ ఫార్మశి కళాశాల సలహాదారునికి అవార్డు



సూళ్లూరుపేట, మే 1 ప్రభాతవార్త : సూళ్లూరుపేటలోని గోకులకృష్ణ ఫార్మశి కళాశాల సలహాదారుడు పొన్నన వెంకట రమేష్‌కు అరుదైన గౌరవం దక్కింది. ఏప్రిల్ 30వ తేదీన శ్రీకాకుళం జిల్లాకు చెందిన వీఆర్ ఎడ్యుకేర్ వ్యవస్థాపకుడు మరియు సిఇఓ అయిన పి.వెంకట రమేష్ విశ్వవిద్య సమ్మేళనం- 2025లో ఎకడమిక్ అడ్వైజర్ ఆఫ్‌ది ఇయర్ అవార్డును అందుకున్నారు. ఈ సభకు భారత ప్రభుత్వ జలశక్తి మంత్రి రాజభూషణ్ చౌదరి, ఫిజి దేశ హై కమిషన్ కౌన్సిలర్ నిలేష్‌కుమార్, ఢిల్లీ శాసనసభ డిప్యూటీ స్పీకర్ మోహన్‌సింగ్ బిష్ట్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం గిలక బ్రహ్మయ్య, సి.శ్రీనివాసబాబా, మద్దులూరి మాలకొండయ్య, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాలగాని పవన్‌కుమార్, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

## మున్సిపాల్టి మేనేజర్‌గా ఉరుకుందమ్మ

నాయుడుపేట, మే 1 ప్రభాతవార్త : మున్సిపాల్టి మేనేజర్‌గా ఉరుకుందమ్మ గురువారం బాధ్యతలు చేపట్టారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మున్సిపాల్టిలో సీనియర్ అసిస్టింటుగా పనిచేస్తూ ఆమెకు ప్రభుత్వం పదోన్నతి కల్పిస్తూ నాయుడుపేట మున్సిపాల్టి మేనేజర్‌గా బదిలీ చేశారు. అనంతరం ఆమె మున్సిపాల్టి కమిషనర్ పజులుల్లాను మర్యాదపూర్వకంగా కలిశారు.

## వైభవంగా ధ్వజారోహణం



నారాయణవనం, మే 1 ప్రభాతవార్త : మండలంలోని సముదాయం గ్రామంలో ప్రసిద్ధి చెందిన టిటిడి అనుబంధ ఆలయం మరగదవల్లీ సమేత అగస్తీశ్వరుని వార్షిక బ్రహ్మోత్సవాల్లో మొదటిరోజు గురువారం రాత్రి పురవీధుల్లో చంద్రప్రభ వాహనాన్ని అదిరోహించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. అంతకుముందు ఉదయం మిథున లగ్నంలో ఘనంగా ధ్వజారోహణం కార్యక్రమం నిర్వహించారు. స్వామి, అమ్మవారి ఊరేగింపు సందర్భంగా టిటిడి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కళాకారులు కోలాటం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఎఇఒ రవి, ఆలయ పర్యవేక్షకులు నాగరాజు, ఆర్జితం ఇన్స్‌పెక్టర్ భరత్, అర్చకులు రమేష్ గురుకుల్, రమణిగురుకల్, భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా ఆరేపల్లి రంగంపేట గంగ జాతర

**అమ్మవారికి పులివర్తి వినీల్ సారె సమర్పణ**



చంద్రగిరి, మే 1 ప్రభాతవార్త: ఆరేపల్లి రంగంపేటలో గురువారం గంగజాతర వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. కూటమి నాయకుల ప్రత్యేక ఆహ్వానం మేరకు ఎంఎల్ఏ పులివర్తి నాని తనయుడు, టిడిపి యువజన నాయకుడు పులివర్తి వినీల్ గ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు భాణాసంచా పేలుళ్ళు, బ్యాండుభాజాల మోతల నడుమ ఘన స్వాగతం పలికారు. గ్రామంలోని ఎగవూరు నడివీధి గంగమ్మ ఆలయానికి చేరుకున్న ఆయన అమ్మవారికి సారెను సమర్పించారు. ఈ క్రమంలో పూజారి అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా వినీల్ గ్రామస్థులతో, కార్యకర్తలతో మమేకమయ్యారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ పల్లినేని సుబ్రమణ్యం నాయుడు, మార్కెట్ యార్డు చైర్మన్ గౌస్ భాషా, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కొండూరు ప్రవీణ్ రాయల్, తుడా మాజీ డైరెక్టర్ ఏజి పల్లి బాల, మేడసాని కుమార్, గ్రామ పినపెద్ద మబ్బు వెంకట సుబ్బయ్య, దేవిలాల్ రాయల్, సక్కూర్ ధనంజయ రెడ్డి, భూపతి రాయల్, భూలక్ష్మి, మల్లెల వాసు, రెడ్డిపల్లి వేణు, చెంగల్రాయ ఆచ్చారి, పచ్చిపాల రమణ, తదితరులు పాల్గొన్నారు.

## తెల్లారక ముందే తలుపులు తట్టిన పింఛన్!



రేణిగుంట, మే 1 ప్రభాతవార్త : మండలంలో తెలతెలవారక ముందే గురువారం ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్లు అధికారులు తలుపులు తట్టి లబ్ధిదారులకు అందజేశారు. తుకివాకం పంచాయతీలో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువంశీ, రేణిగుంట తహసిల్దార్ సురేష్ బాబు, ఎంపీడీవో విష్ణు చిరంజీవి, డిప్యూటీ ఎంపీడీవో ప్రభురావు,తూకివాకం సర్పంచ్ మునిశేఖర్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ భాస్కర్ యాదవ్, సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. మండలంలో ప్రతి గ్రామం నందు సచివాలయాల వారీగా లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ వేగవంతంగా అధికారులు పంపిణీ చేశారు. రేణిగుంట మండలంలో 8797 పింఛన్లకుగాను 8388పింఛన్లను పంపిణీ చేశారు. 95.3శాతం పింఛన్ల పంపిణీ పూర్తి చేశారు.

## రద్దీకి అనుగుణంగా భక్తులకు నాణ్యమైన సేవలు

**-డాలర్లు,కొబ్బరికాయల అమ్మకాలపై అదనపు ఈఓవెంకయ్యచౌదరి ఆరా**



తిరుమల,మే 1 ప్రభాతవార్తప్రతినిధి: వేసవి సెలవుల్లో రద్దీకి అనుగుణంగా భక్తులకు నాణ్యమైన సేవలందించాలని టిటిడి అదనపుఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సిబ్బందికి సూచనలిచ్చారు. దేవుని దర్శనం కోసం వచ్చిన భక్తులు ఆలయం వెలుపల అఖిలాండం వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకోవడం ఉంటుందని, కౌంటర్లో విక్రయిస్తున్న కొబ్బరికాయలు నాణ్యతగా ఉండేలా చూడాలన్నారు. గురువారం సాయంత్రం ఆలయానికి ఎదురుగా ఉన్న టిటిడి ప్రచురణల విక్రయశాలను ఆయన తనిఖీ చేశారు. టిటిడి అగరబత్తీల విక్రయాలు, పంచగవ్యఉత్పత్తుల విక్రయాలుపై కూడా గమనించారు. డాలర్లు కౌంటర్‌లను తనిఖీ చేసి అమ్మకాలపై ఆరా తీశారు.

# గూడూరు డివిజన్

## సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకి వినతి



సూళ్లూరుపేట, మే 1 ప్రభాతవార్త :శ్రీహరికోట రిటైర్డ్ ఎంప్లాయిస్ సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీని ఆమె నివాసంలో కలిశారు. పలు సమస్యలు పరిష్కరించాలని ఆమెకు వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగా హోలీ క్రాస్ వద్ద నిరంతరం ప్రమాదాలు జరుగుతున్నాయని, రైల్వేగేటు వద్ద అండర్‌బ్రిడ్జి చాలా కాలంగా పెండింగ్‌లో ఉందని తెలియజేశారు. దీని వలన వాహనదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అలాగే ఆర్యభట్ట నగర్‌లో రోడ్డు డ్రైనేజి వాటర్ వీధిదీపాలు పారిశుధ్యం సక్రమంగా జరగడం లేదన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సుబ్బులు కుమార్‌స్వామి, పళణి, నారాయణ, కనకరాజు, బాలయ్య, సుబ్రహ్మణ్యం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిగ చలివేంద్రం ప్రారంభం




సూళ్లూరుపేట, మే 1 ప్రభాతవార్త : పట్టణంలోని కోళ్లమిట్టలో శ్రీభగవాన్ వెంకయ్య స్వామివారి ధ్యానమందిర ఆలయ కమిటీ సోమవారం మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు ఆకుతోట రమేష్, తెలుగు యువత అధ్యక్షులు మేడా సాయి పాల్గొన్నారు. టీడీపీ నేతల కొండలరావు, వెంకటస్వామి, ఆలీభాయ్, దాము, మునిరాజా, ఆలయ కమిటీ సభ్యులు హాజరయ్యారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్సీ పరామర్శ



చిట్టమూరు, మే 01 ప్రభాతవార్త: మల్లం గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత మాచిరెడ్డి సుధాకర్‌రెడ్డి తల్లి ఇటీవల మృతి చెందారు.ఎమ్మెల్సీ గూడూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మేరిగా మురళీధర్ గురువారం పరామర్శించారు. అలాగే చిట్టమూరు గ్రామానికి చెందిన జంగిట సురేష్ బాబుల పెద్దమ్మ చనిపోగా ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సన్నారెడ్డి శ్రీనివాసులరెడ్డి. పార్టీ జిల్లా కార్యదర్శి పేట రాజా రెడ్డి. పార్టీ నాయకులు చెన్నారెడ్డి బాబురెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కార్మికులు హక్కులపై అవగాహన కలిగివుండాలి



నాయుడుపేట, మే 1 ప్రభాతవార్త : సమాజంలో కార్మికులు వారి హక్కులపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగివుండాలని నాయుడుపేట జూనియర్ సివిల్ జడ్జి మీనాక్షిసుందరి తెలియజేశారు. కార్మికుల రోజు సందర్భంగా అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన న్యాయ చైతన్య సదస్సుకు ఆమె ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు.జూనియర్ సివిల్ జడ్జి మీనాక్షిసుందరి మాట్లడుతూ కార్మికులు హక్కులపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి చైతన్యం కావాలని సూచించారు.సమాజ అభివృద్ధిలో కార్మికులు కీలకపాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ పజులుల్లా,బార్ అసోషియేషన్ అధ్యక్షుడు ఆశ చెంచుకృష్ణయ్య,లాయర్ చదలవాడ కుమార్,కార్మికులు తదితరులు ఉన్నారు.

## చింతవరంలో ఉచిత ఖత్నా కార్యక్రమం

**- ముతవల్లీ కమిటీ అధ్యక్షులు ఎండీ. అబ్దుల్ రహీం**



చిల్లకూరు, మే 1 ప్రభాతవార్త: ఇస్లాంలోని ప్రతి అంశం సైన్స్‌తో ముడిపడి ఉంటుందని ముతవల్లీ కమిటీ నియోజకవర్గ అధ్యక్షులు ఎండీ. అబ్దుల్ రహీం అన్నారు. గురువారం గూడూరు నియోజక వర్గం చిల్లకూరు మండలం చింతవరం గ్రామంలో పేద ముస్లిం చిన్నారులకు ముతవల్లి కమిటీ ఆధ్వర్యంలో ఉచిత ఖత్నా (ఒడుగులు) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని చింతవరం పరిసర ప్రాంత ముస్లిం సోదరులు సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త సూచించిన అల్లాహ్‌చే ఉద్దేశించబడిన ఆచారా లలో ఖత్నా (సున్తీ, ఒడుగుల) కార్యక్రమం ముఖ్యమైందన్నారు. ఇస్లాం ధర్మంలో అనుసరిస్తున్న ఆచార, వ్యవహారాలన్నీ సైన్స్‌తో ముడిపడి ఉంటాయని ప్రఖ్యాత శాస్త్రవేత్తల ప్రయోగాలు రుజువు చేస్తున్నాయని వెల్లడించారు. చింతవరంలో మతాలకతీతంగా ఒడుగుల కార్యక్రమాన్ని నిర్వహించడం మతసామర్యాని చక్కటి నిదర్శనమన్నారు. ఖత్నా చేయించుకోవడం వలన ఆరోగ్యంగా ఉండడమే కాకుండా పలు రకాల వ్యాధులు దరిచేరవన్నారు. ముఖ్యంగా పవిత్రమైన ఖత్నా కార్యక్రమం నిర్వహించేందుకు స్కూల్‌ను వేదికగా ఇచ్చిన రేస్ స్కూల్ యాజమాన్యం, ప్రిన్సిపల్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ముతవల్లి కమిటీ అధ్యక్షుడు ఎండీ. అబ్దుల్ రహీం, ప్రధాన కార్యదర్శి ఎండీ. జీలానీ భాయ్, అమీరుద్దీన్, అలీఖాన్, మోమిడి జులానీబాష, ఏరూరు మహబూబ్ బాష, షబ్బీర్, మోలా, రేస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరెస్పాండెంట్ సుబ్బయ్య, ప్రిన్సిపల్ బాల చెన్నయ్య, చింతవరం, పరిసర గ్రామాల ముస్లిం సోదరులు, చిన్నారులు, ముతవల్లీ కమిటీ సభ్యులులు పాల్గొన్నారు.

## కాణిపాకం ఆలయానికి బంగారు, వెండి ఆభరణాలు విరాళం



కాణిపాకం, మే 1 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంకు భక్తులు బుధవారం సుమారు 15 లక్షల రూపాయలు విలువగల బంగారు, వెండి ఆభరణాలను విరాళంగా అందజేశారు. కాణిపాకం దేవస్థానం మాజీ ప్రధాన అర్చకులు దివంగత చంద్రమౌళి గురుకుల్, సుబ్బరత్నమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమార్తెలు వసంత, శ్రీలత, అల్లుడు రాఘవేంద్ర గురుకుల్‌లు సుమారు 15 లక్షలు విలువగల సుమారు 200 గ్రాముల బంగారు,వెండి ఆభరణాలు (గాజులు, కమ్మలు, హారం, చైన్,ముక్కు పుడకలు, 500 గ్రాముల వెండి బిస్కెట్)లను ఆలయానికి విరాళంగా అందజేశారు. వీటిని ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్‌కు అందజేశారు. దాతలకు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరెండెంట్లఉ కోదండపాణి, వాసు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ రవి, దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## ఫౌల్ట్రీ రంగం ద్వారా ఉపాధి కల్పనకు చర్యలు : కలెక్టర్



చిత్తూరు రూరల్, మే 1 ప్రభాతవార్త: జిల్లా రైతాంగం వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమ, ఫౌల్ట్రీ రంగాల్లో ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సుమిత్ కుమార్ పశుసంవర్ధకశాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ భవనంలో గురువారం కలెక్టర్ సుమిత్‌కుమార్ జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ ఆరీఫ్‌తో కలిసి ఫౌల్ట్రీ రంగంలో ఉపాధి అవకాశాల నిమిత్తం ఆసక్తి వున్న రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ రైతులు వ్యవసాయంతో పాటు పాడి, ఫౌల్ట్రీ రంగాల్లో వున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉపాధి పొందానికి కృషి చేయాలన్నారు. ఫౌల్ట్రీ రంగంలో ఆసక్తి వున్న రైతులకు నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ సహకారంతో ముందుగా ఫౌల్ట్రీ రంగంలో విజయ వంతమైన రైతులతో తగు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుం దన్నారు. నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ సభ్యుడు రమేష్ మాట్లాడుతూ ఫౌల్ట్రీ రంగంలో ఆసక్తి వున్న రైతులు మాత్రమే ఈ రంగంలో రాణించగలరని, వారికి అవసరమైన పూర్తి సహాయ సహకారాలు తమ సంస్థ అందిస్తోందన్నారు. ఈ సమావేశంలో ఎన్ఇసి జోనల్ చైర్మన్ శ్రీనివాసులు నాయుడు, యాదమరి, బంగారుపాళ్యం మండలాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఉపాధి కూలీల ఆత్మీయ సమావేశంకు కుప్పం రైతు

కుప్పం, మే 1 ప్రభాతవార్త : విజయవాడలో డి.సిఎం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ నిర్వహించిన రాష్ట్రస్థాయి ఉపాధిహామీ శ్రామికుల ఆత్మీయ కలయిక కార్యక్రమంకు కుప్పం మండలం చెక్కునత్తం పంచాయతీకి చెందిన రైతు రామప్ప హాజరయ్యాడు. ఈసందర్భంగా అతను డిప్యూటీ సిఎం ఒఎస్‌డి, ఐఎఎస్ అధికారి కృష్ణతేజతో మాట్లాడుతూ తనకు ఉపాధిహామీ పథకం ద్వారా కలిగిన లబ్ది గురించి వివరించాడు.